


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 138 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఒంగోలు | శుక్రవారం 23 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :138 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : ONGOLE | FRI 23 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur





- కోట్ల జీవీఎంసీడ చిల్లర ఖర్చుకూ చేతులు జాపే దుస్థితి!
- ప్రజారోగ్య శాఖను పట్టిపీడిస్తున్న కాలం చెల్లిన వాహనాల భూతం
- పేరుకే కోట్ల ఆదాయంఉ పనికొచ్చే వాహనాలే కరవు
- 96 వార్డులు 10 జోన్లుఉ క్షేత్రస్థాయిలో గందరగోళం
- ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న పాత వాహనాలు
- కొత్త వాహనాల కొటేషన్లు.. ఫైళ్లకే పరిమితం

**గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఆదాయం అక్షరాల కోట్ల రూపాయల్లో ఉన్న మహాసంస్థ. కానీ అదే సంస్థ ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఖర్చుల విషయంలో మాత్రం చిత్తశుద్ధి కోల్పోయిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన శాఖలోనే నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందని, కాలం చెల్లిన వాహనాలతోనే సేవలు కొనసాగించడం ద్వారా అధికారుల వైఖరి బహిర్గతమవుతోంది.** బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్,విశాఖపట్నం, జనవరి 22 :

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పేరుకే కోట్ల రూపాయల ఆదాయం ఉన్న మహా సంస్థ. కానీ ఖర్చు విషయానికి వచ్చేసరికి మాత్రం పేదోడిలా ప్రవర్తిస్తున్న తీరు అధికారుల పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేపుతోంది. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ప్రజారోగ్య శాఖ పరిస్థితి చూస్తే, జీవీఎంసీలో అసలు జబ్బే అక్కడే ఉందేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల జీవీఎంసీ పరిధిలోని 96 వార్డులను 10 జోన్లుగా విభజించారు. పాలన సులభతరం చేయాలన్న ఉద్దేశంతో చేసిన ఈ విభజన కాగితాలకే పరిమితమైందని, క్షేత్రస్థాయిలో పరిస్థితి మరింత దారుణంగా మారిందని ఉద్యోగులు, ప్రజలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. కారణంఉ సానిటేషన్, మలేరియా విభాగాల్లో ఉపయోగిస్తున్న వాహనాల పరిస్థితి.

> కోట్ల రూపాయల బడ్జెట్ ఉన్న జీవీఎంసీ ప్రజల ఆరోగ్యాన్ని ఇలా నిర్లక్ష్యం చేస్తే నగర భవిష్యత్తు ఏమవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా జీవీఎంసీ
>
> **ఇప్పటికైనా స్పందించాలి... కమిషనర్ గారూ!**
>
> ఉన్నతాధికారులు, ముఖ్యంగా కమిషనర్ స్పందించి ప్రజారోగ్య శాఖకు తక్షణమే కొత్త వాహనాలు అందించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే.. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన సంస్థే ప్రజల ఆరోగ్యానికి ప్రమాదంగా మారిందన్న ముద్ర జీవీఎంసీపై పడడం ఖాయమనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

**సెల్లార్లకే పరిమితమవ్వాల్సిన వాహనాలుఉ రోడ్లపై పరుగులు!**

కాలం చెల్లి, పూర్తిగా ఖండం అయిపోయిన వాహనాలను ఇప్పటికీ విధుల్లో వినియోగిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇవి వాడకానికి అర్హత కోల్పోయి ఉండాల్సిన వాహనాలు. కానీ అధికారుల నిర్లక్ష్యం, నిర్లిప్త వైఖరి వల్ల అవే వాహనాలు రోడ్లపై తిరుగుతూ ప్రమాదాలకు దారితీస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

**కొత్త వాహనాల కోసం కొటేషన్లుఉ ఫైళ్లలోనే సమాధి**

కొత్త వాహనాల కొనుగోలుకు ఎన్నిసార్లు కొటేషన్లు పిలిచినా, అవన్నీ మెకానిక్ సెక్షన్, ఈఈ కార్యాలయాల కబోర్డుల్లోనే దుమ్ము పట్టి ఉన్నాయన్న విమర్శలు ఉన్నాయి. అవసరం ఉన్నా, నిధులు ఉన్నా కొత్త వాహనాలను విడుదల చేయడంలో అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారన్న ప్రశ్నకు సమాధానం లభించడం లేదు.

**ప్రమాదాలు జరిగినాఉ గుట్టుచప్పుడు కాకుండా కొనసాగింపు!**

పాత వాహనాల వల్ల ఇప్పటికే పలు చిన్నపాటి ప్రమాదాలు చోటుచేసుకున్నాయన్న సమాచారం ఉన్నా, వాటిని బయటకు రానివ్వకుండా మళ్లీ అదే వాహనాలను వినియోగించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని చెప్పవచ్చు. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన శాఖలోనే ఇంత అలసత్వం ఉంటే, ఇక నగర ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**జోన్లు పెరిగాయిఉ వాహనాలు మాత్రం పెరగలేదు!**

వార్డుల పరిధి పెరిగి, పనిభారం అధికమైనా కనీసం కొత్త వాహనాలు ఇవ్వకుండా, కాలం చెల్లిన చిన్న వాహనాలతోనే సేవలు కొనసాగించాలనుకోవడం ప్రజారోగ్యంపై చేస్తున్న నేరంతో సమానమని పలువురు అభిప్రాయపడుతున్నారు.


ఎపిసోడ్ -2 లో....


ప్రజారోగ్య శాఖలోనే అసలు 'జబ్బు'?

కొత్త వాహనాల కొటేషన్లుఉ ఫైళ్లకే పరిమితం చేసింది ఎవరు..?

## ఆ కోటరీని నమ్మితే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు





- లిక్కర్ స్కాంలో ముగిసిన విజయసాయి రెడ్డి ఈడీ విచారణ
- అనంతరం మీడియాతో మాట్లాడిన విజయసాయి
- రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదని స్పష్టం
- జగన్ చుట్టూ ఉన్న కోటరీ వల్లే పార్టీకి నష్టమంటూ వ్యాఖ్య
- తనపై చేసిన వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ ఆరోపణల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరైన వైసీపీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేయడంతో పాటు, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోటరీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారి వల్లే పార్టీకి ఈ దుస్థితి దాపురించిందని, ఆ కోటరీ మాటలు నమ్మితే జగన్ మళ్లీ అధికారంలోకి రావడం అసాధ్యమని తేల్చిచెప్పారు.గత ఏడాది రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన విజయసాయి రెడ్డి, ఆ నిర్ణయంపై యూ-టర్న్ తీసుకున్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదని, జూన్ తర్వాత తన రాజకీయ భవిష్యత్ ప్రణాళికలను వెల్లడిస్తానని స్పష్టం చేశారు. లిక్కర్ స్కామ్


- మిగతా 2లో...


## దావోస్ వేదికగా ఆసక్తికర భేటీ... రేవంత్ రెడ్డిని కలిసిన నారా లోకేశ్

- పరస్పర సహకారంతో అభివృద్ధిపై ఇరు నేతల చర్చ
- ఏపీ విద్యా సంస్కరణలు, ఐటీ ప్రగతిని వివరించిన నారా లోకేశ్
- తెలంగాణ స్కిల్ క్యాంపస్‌లను చూడాలని లోకేష్‌కు రేవంత్ ఆహ్వానం
- మేడారం జాతరకు రావాలని లోకేష్‌ను ఆహ్వానించిన సీఎం





- మిగతా 2లో...


## లోయలో పడిన ఆర్మీ వాహనం.. 10 మంది సైనికులు మృతి

- జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం
- 200 అడుగుల లోతులోకి పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం
- గాయపడిన సైనికులు మిలిటరీ ఆసుపత్రికి తరలింపు



**పెన్ పవర్ డెస్క్:**జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన వాహనం లోయలో పడిపోయింది. చంబా-బందేర్వా హైవేపై ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా... పలువురు గాయపడ్డారు. ఆర్మీకి చెందిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది ప్రయాణిస్తున్నారు. డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోవడంతో ప్రమాదం సంభవించింది. లోయలో సుమారు 200 అడుగుల లోతులోకి వాహనం పడిపోయింది. హై ఆల్టిట్యూడ్ పోస్టు వద్దకు వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే ఆర్మీతో పాటు పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడినవారిని ఉదంపూర్ మిలిటరీ ఆసుపత్రికి తరలించారు.



## జులై నాటికి ఏపీలో శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్..

### దావోస్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి

- ప్రపంచవ్యాప్తంగా క్వాంటమ్ నిపుణులకు తీవ్ర కొరత ఉందని వెల్లడించిన మంత్రి లోకేశ్
- అమరావతిని క్వాంటమ్ హబ్‌గా మార్చి, కంప్యూటర్ల తయారీ, ఎగుమతే లక్ష్యమన్న లోకేశ్
- ఏపీలో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ (C4IR) ఏర్పాటుకు చర్యలు
- ఇంధన పరివర్తన, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ఏపీకి డబ్ల్యూఈఎఫ్ సహకారం

**పెన్ పవర్ డెస్క్:**క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఆంధ్రప్రదే శ్ కీలక ముందడుగు వేయనుందని, 2026 జులై


- మిగతా 2లో...


## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్...

### శివరాత్రికి ముందే కోటప్పకొండ కొత్త రోడ్డు ప్రారంభం

- కోటప్పకొండ - కొత్తపాలెం రోడ్డును ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- రూ.3.9 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో 8 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం
- శివరాత్రికి ముందే రోడ్డు పూర్తి చేస్తామన్న హామీని నెరవేర్చిన పవన్
- లక్షన్నర మంది భక్తులతో పాటు స్థానిక రైతులకు, విద్యార్థులకు ప్రయోజనం
- గిరిప్రదక్షణ మార్గం నమూనా, జింకల పార్కును పరిశీలించిన డిప్యూటీ సీఎం




- మిగతా 2లో...


## దావోస్ పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకున్న సీఎం చంద్రబాబు
- పర్యటన ద్వారా రాష్ట్రానికి రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారమయ్యాయని వెల్లడి
- గూగుల్, ఐబీఎం సీఈఓలు, లక్ష్మీ మిట్టల్ సహా 16 మంది పారిశ్రామికవేత్తలతో సమావేశం
- ఉదయం హైదరాబాద్‌కు చేరుకుని, అమరావతిలో విధుల్లో పాల్గొననున్న సీఎం
- ప్రపంచ సంస్థలు భారత్ వైపు చూస్తున్నాయని, ఇది శుభపరిణామమని వ్యాఖ్య


- మిగతా 2లో...




## ఎడిటర్ వ్యూ

# జనతా పార్టీ ఆవిర్భావ నేపథ్యం

49 ఏళ్ళ క్రితం ఇదే రోజున అంటే 1977 జనవరి 23న 'జనసంఘ్', 'భారతీయ లోక్‌దళ్', కాంగ్రెస్ (ఓ), 'స్వతంత్ర పార్టీ', 'సోషలిస్టు పార్టీ'లు కలిసి నేటి భారతీయ జనతా పార్టీ పూర్వపు భాగస్వామియైన 'జనతాపార్టీ'గా ఏర్పడ్డాయి. ఈ నేపథ్యాన్ని పరిశీలిస్తే.. 1951 అక్టోబర్ 21న ఢిల్లీలో శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ పార్టీని ఏర్పాటు చేశాడు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావనలపై ఏర్పాటు చేసిన ఈ పార్టీకి ఎన్నికల చిహ్నంగా దీపం గుర్తు లభించింది. 1952లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఈ పార్టీకి 3 లోక్‌సభ స్థానాలు లభించాయి. అందులో ఒక స్థానం పార్టీ స్థాపకుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ విజయం సాధించింది. 1967 తరువాత ఈ పార్టీ బలపడింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావనలపై ఆధారపడిన పార్టీ కావడంతో ఈ పార్టీ హిందూ జాతీయవాద లక్షణాలను కలిగిఉంది. ఈ పార్టీలో ప్రముఖ స్థానాలను కలిగిన నాయకులు కూడా ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలే. 1964లో ఏర్పడిన విశ్వ హిందూ పరిషత్తు ఈ పార్టీకి సన్నిహితంగా ఉంది. జవహర్ లాల్ నెహ్రూ కాలంలో ఆయన సోషలిస్టు భావనలకు విసుగు చెందిన పలు భారతీయ జాతీయ కాంగ్రెస్ నేతలు ఈ పార్టీ పట్ల ఆకర్షితులయ్యారు. రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో ఈ పార్టీ ఉనికి నిలుపుకుంది. 1975లో దేశంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించడంతో విపక్షాలకు చెందిన పలు నేతలను ఎలాంటి కారణం లేకుండానే జైళ్ళకు తరలించారు. అదే కాలంలో భారతీయ జనసంఘ్ ప్రముఖ నేతలు కూడా జైలుజీవితం గడిపారు. 1977లో అత్యవసర పరిస్థితిని తొలిగించి ఎన్నికలు జరుపడంతో దేశంలో మారిన రాజకీయ సమీకరణాల వలన భారతీయ జనసంఘ్‌తో పాటు భారతీయ లోక్‌దళ్, కాంగ్రెస్ (ఓ), సోషలిస్ట్ పార్టీలు కలిసి ఉమ్మడిగా జనతా పార్టీని ఏర్పాటు చేసుకున్నాయి. 1951లో శ్యాంప్రసాద్ ముఖర్జీ చే స్థాపించబడిన జనసంఘ్ 1977లో జనతా పార్టీలో విలీనం చేయబడింది. ఎన్నికలలో ఈ పార్టీ విజయం సాధించడంతో భారతదేశంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొలి కాంగ్రెసేతర ప్రభుత్వంగా జనతా ప్రభుత్వం పేరు సంపాదించింది. మురార్జీ దేశాయ్ నేతృత్వం వహించిన జనతా ప్రభుత్వంలో పూర్వపు జనసంఘ్ నేతలైన అటల్ బిహారీ వాజపేయికి విదేశాంగ మంత్రిత్వ శాఖ లభించగా, లాల్ కృష్ణ అద్వానీకి సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ లభించింది. జనతా ప్రభుత్వం విచ్ఛిన్నం కావడంతో 1980 లోక్‌సభ ఎన్నికల ముందు జనసంఘ నేతలు జనతా పార్టీ నుండి బయటకు వచ్చి భారతీయ జనతా పార్టీ పేరుతో ఎప్రిల్ 6న కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ భారతదేశంలో ప్రముఖ జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటి. రాజకీయ కురు పితామహుడు అటల్ బిహారీ వాజపేయి భారతీయ జనతా పార్టీకి తొలి అధ్యక్షుడిగా పనిచేశారు. 1980లో ప్రారంభించిన ఈ పార్టీ దేశములోని హిందూ అధికసంఖ్యాక వర్గం యొక్క మత సాంఘిక, సాంస్కృతిక విలువల పరిరక్షణను ధ్యేయంగా చెప్పుకుంటుంది. సాంప్రదాయ సాంఘిక నియమాలు, దృఢమైన జాతీయ రక్షణ దీని భావ జాలాలు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధానపాత్ర పోషిస్తున్న సంఘ్ పరివార్ కుటుంబానికి చెందిన వివిధ రకాల హిందూ జాతీయవాద సంస్థలు భారతీయ జనతా పార్టీకి కార్యకర్తల స్థాయిలో గట్టి మద్దతు ఇస్తున్నాయి. 1989 తరువాత ఈ పార్టీ బలపడింది. అటల్ బిహారీ వాజపేయి 3 సార్లు ప్రధానమంత్రి పదవిని కూడా చేపట్టినారు. భాజపా, అనేక ఇతర పార్టీల మద్దతుతో 1999 నుండి 2004 వరకు భారతదేశ ప్రభుత్వము భారత కేంద్ర ప్రభుత్వాన్ని పాలించింది. దాని సీనియర్ నాయకులైన అటల్ బిహారీ వాజపేయి ప్రధాని గాను, లాల్ కృష్ణ అద్వానీ ఉప ప్రధాన మంత్రి గానూ పనిచేశారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమిలో ప్రధాన పార్టీ అయిన భాజపా, భారత పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షముగా 2014 మే వరకు కొనసాగింది. సార్వత్రిక ఎన్నికలలో లోక్ సభ లోని 543 స్థానాలకు మునుపెన్నడూ లేనన్ని 281 స్థానాలు గెలుచుకున్న భాజపా (మిత్ర పక్షాలతో కలిసి జాతీయ ప్రజాస్వామ్య కూటమికి 337 స్థానాలు) నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేబట్టింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో లోక్ సభ ఎన్నికల్లో 303 స్థానాల్లో విజయం సాధించింది. 2024 ఎన్నికల్లో 543 స్థానాలలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ కూటమి 293 స్థానాలతో మెజారిటీ సాధించింది. ఇందులో బీజేపీ పార్టీ స్వంతంగా గెలుచుకున్న 240 సీట్లు ఉన్నాయి, ప్రతిపక్ష ఇండియా కూటమికి 234 సీట్లు వచ్చాయి, ఇందులో కాంగ్రెస్ పార్టీకి స్వంతంగా గెలుచుకున్న 99 స్థానాలు ఉన్నాయి. 2024 జూన్ 9న, భారతీయ జనతా పార్టీ మెజారిటీని కోల్పోయినప్పటికీ, జాతీయ ప్రజాస్వామ్య కూటమికి నాయకుడిగా ఎన్నికై, ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో మళ్లీ అధికారం చేపట్టింది. ప్రస్తుతం మూడవ సారి నరేంద్ర మోడీ ప్రధానిగా ప్రభుత్వంగా కొనసాగుతున్నది.

# దావోస్ వేదికగా ఆసక్తికర భేటీ... రేవంత్ రెడ్డిని కలిసిన నారా లోకేశ్

స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా తెలుగు రాష్ట్రాల నేతల మధ్య స్నేహపూర్వక భేటీ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల అభివృద్ధి, ప్రగతి ప్రణాళికలపై ఇరువురు నేతలు ఫలవంతమైన చర్చలు జరిపారు. పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల సమగ్రాభివృద్ధి సాధ్యమని ఇద్దరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భాగంగా మంత్రి నారా లోకేశ్... సీఎం రేవంత్ రెడ్డిని మంగళగిరి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ప్రతిగా సీఎం రేవంత్ రెడ్డి కూడా లోకేశ్ ను సత్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో చేపడుతున్న విద్యా సంస్కరణలు, ఐటీ రంగంలో సాధిస్తున్న ప్రగతిని లోకేశ్ ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యంగా 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' కోసం తీసుకుంటున్న చర్యలు, వాటి ద్వారా వస్తున్న సానుకూల ఫలితాల గురించి చర్చించారు. దీనిపై స్పందించిన రేవంత్ రెడ్డి, తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి తెలిపారు. ముఖ్యంగా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా టాటా సంస్థ సహకారంతో తెలంగాణలోని ఐటీఐలను ఆధునిక స్కిల్ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దామని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ క్యాంపస్‌లను సందర్శించి, అక్కడ అమలవుతున్న కార్యక్రమాలను పరిశీలించాలని లోకేశ్ ను ఆయన ఆహ్వానించారు. అలాగే, కోట్లాది మంది భక్తులు దర్శించుకునే మేడారం సమ్మక్క-సారలమ్మ దేవస్థానాన్ని వందల కోట్ల రూపాయలతో ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం చూపని చొరవతో రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, తప్పకుండా వనదేవతలను దర్శించుకోవాలని లోకేష్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.
పెట్టుబడుల సాధనలో తెలుగు రాష్ట్రాలు పరస్పరం పోటీపడుతూనే, అభివృద్ధి విషయంలో సహకరించుకోవాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ స్ఫూర్తితో ముందుకెళితే దేశానికే తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్...

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి భక్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. శివరాత్రి ఉత్సవాలలోపు రహదారి సౌకర్యం కల్పిస్తామన్న హామీని నెరవేరుస్తూ... కోటప్పకొండ - కొత్తపాలెం గ్రామాల మధ్య నిర్మించిన నూతన రహదారిని గురువారం ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. రూ.3.9 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో 8 కిలోమీటర్ల మేర ఈ రోడ్డును నిర్మించారు.
కోటప్పకొండ క్షేత్ర దర్శనం అనంతరం కొండ దిగువన ఉన్న శివస్థూపం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఆ తర్వాత రోడ్డుపై కొంత దూరం నడిచి, నిర్మాణ నాణ్యతను స్వయంగా పరిశీలించారు. గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్ బాబు ఈ రోడ్డు ఆవశ్యకతను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. భక్తుల ఇబ్బందులను తొలగించేందుకు ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పవన్, శివరాత్రి నాటికి రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నూతన రహదారితో మహాశివరాత్రి ఉత్సవాలకు తరలివచ్చే సుమారు లక్షన్నర మంది భక్తుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. అంతేకాకుండా, కొత్తపాలెం గ్రామ పరిసరాల్లోని రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు, గోనేపూడి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కూడా ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడనుంది. రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా గోనేపూడి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పవన్ కల్యాణ్‌ను కలిసి, తమ కోసం రహదారి నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పాఠశాలకు క్రీడా మైదానంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్.. కోటప్పకొండలో చేపట్టనున్న గిరిప్రదక్షిణ మార్గం నమూనా లేఅవుట్‌తో పాటు, జింకల పార్కును కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, జనసేన నరసరావుపేట ఇన్‌ఛార్జ్ సయ్యద్ జిలాని, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర అధికారులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఆ కోటరీని నమ్మితే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు

- మొదటి పేజి తరువాయి

విచారణలో భాగంగా ఈడీ అధికారులు తనను ప్రశ్నించారని, అయితే అసలు ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని తాను భావించడం లేదని అధికారులకు చెప్పినట్లు వెల్లడించారు. మిథున్ రెడ్డి కోరిక మేరకు శ్రీధర్ రెడ్డి కంపెనీకి సిఫారసు చేసిన మాట వాస్తవమేనని, కానీ రూ.100 కోట్లు ఏర్పాటు చేయాలని జగన్ తనతో ఎన్నడూ చెప్పలేదని ఆయన కుండబద్దలు కొట్టారు.
ఈ సందర్భంగా జగన్ చుట్టూ ఉన్న కోటరీపై విజయసాయి రెడ్డి తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేశారు. "జగన్ చుట్టూ ఉన్న కోటరీ పెట్టే వేధింపులు, అవమానాలు తట్టుకోలేకపోయాను. ఆ కోటరీయే నన్ను పొగబెట్టి నెమ్మదిగా పార్టీ నుంచి బయటకు పంపించింది. కోటరీలోని కొందరు ఇప్పటికీ తింటూనే ఉన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నాకు ఇప్పుడు గౌరవం లేకుండా పోయింది. ఈ కోటరీ మాటలు నమ్మడం కొనసాగిస్తే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు" అని ఘాటుగా విమర్శించారు. తాను 'నంబర్ 2' అనే మాట వాస్తవమేనని, కానీ, కేవలం తనపై కేసులు వచ్చినప్పుడు, వాటిని ఎదుర్కోవడానికి మాత్రమే తనను నంబర్ 2గా ప్రచారం చేశారని వాపోయారు. కానీ లాభాలు పంచుకోవడంలో మాత్రం తన స్థానం వంద తర్వాతనే అని అన్నారు. ఇక 'ప్రలోభాలకు లొంగిపోయారు' అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని, ఆ వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకుంటేనే తదుపరి ఆలోచన ఉంటుందని షరతు విధించారు. టీడీపీ కూటమిని విడగొడితేనే జగన్‌కు మళ్లీ అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషణ చేశారు. తనకు విశాఖలో ఒక అపార్ట్‌మెంట్ తప్ప మరేమీ లేదని, ఏడాదిగా వ్యవసాయం చేసుకుంటున్నానని, సంబంధం లేని విషయాల్లో తనను ఇరికించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విజయసాయి రెడ్డి వ్యాఖ్యలు ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

# దావోస్ పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో తన నాలుగు రోజుల పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి బయల్దేరారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొన్న ఆయన, శుక్రవారం ఉదయం 8:25 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా అమరావతికి పయనమై, ఉదయం 11:30 గంటల నుంచి సచివాలయంలో అధికారిక విధుల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యంత ఫలవంతంగా సాగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. కేవలం మూడు రోజుల సమావేశాల ద్వారానే గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), వ్యవసాయం, టూరిజం వంటి కీలక రంగాల్లో సుమారు రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారమయ్యాయని ఆయన వివరించారు. ఈ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న ప్రగతిని, అందుబాటులో ఉన్న వనరులను ప్రపంచ వేదికపై సమర్థంగా వివరించగలిగామని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రపంచ దిగ్గజ సంస్థలు ఇప్పుడు భారత్ వైపు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, దేశంలోని యువశక్తి, సమర్థ నాయకత్వం, సానుకూల పాలసీలే ఇందుకు కారణమని ఆయన విశ్లేషించారు. తన పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు మొత్తం 36కు పైగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆర్సెలర్ మిట్టల్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఐబీఎం సీఈఓ అర్వింద్ కృష్ణ వంటి 16 మందికి పైగా దిగ్గజ పారిశ్రామికవేత్తలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతోనూ భేటీ అయ్యారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహించిన 9కి పైగా సెషన్లలో పాల్గొని, ప్రపంచ పారిశ్రామిక రంగంలోని తాజా పోకడలను, పారిశ్రామికవేత్తల ఆలోచనలను తెలుసుకున్నారు. ఈ సదస్సు 'బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచానికి మరింత చేరువ చేసేందుకు, రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాలను అంచనా వేసేందుకు ఎంతగానో దోహదపడిందని ఆయన పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా యూరప్‌లోని తెలుగు ప్రజలతోనూ చంద్రబాబు మమేకమయ్యారు. తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని వారిలో ఆత్మవిశ్వాసం నింపారు. దావోస్ వేదికగా పలు జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను, పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు.

# టీవీకే పార్టీకి విజిల్ గుర్తు... ప్రవీణ్ చక్రవర్తి వ్యాఖ్యలతో కాంగ్రెస్ లో కలకలం!

**విజయ్ పార్టీకి విజిల్ గుర్తు కేటాయింపుపై కాంగ్రెస్ నేత హర్షం**

**ప్రవీణ్ చక్రవర్తి సోషల్ మీడియా పోస్ట్**

**డీఎంకేతో పొత్తు కొనసాగుతుందని కాంగ్రెస్ అధిష్ఠానం స్పష్టం**

**గతంలోనూ విజయ్‌తో ప్రవీణ్ భేటీ కావడంపై కొనసాగుతున్న చర్చ**

**నేతల వ్యాఖ్యలతో డీఎంకే-కాంగ్రెస్ కూటమిలో గందరగోళ పరిస్థితులు**



కాంగ్రెస్ పార్టీకి సొంత నేతలతోనే తల పోట్లు కొత్తేమీ కాదు. జాతీయ స్థాయిలో శశిథరూర్ వంటి వారు కాంగ్రెస్ వ్యతిరేక గళం వినిపిస్తుండడం తెలిసిందే. రాష్ట్రాల స్థాయిలోనూ కొందరు కాంగ్రెస్ అసమ్మతివాదులు ఉన్నారు. అలాంటివారిలో తమిళనాడు నేత ప్రవీణ్ చక్రవర్తి ఒకరు. ఆయన కాంగ్రెస్ లో ఉన్నప్పటికీ, దాదాపు ప్రతి విషయంలోనూ 'పార్టీ లైన్'కు ఆవలేఉంటారు. తాజాగా, విజయ్ టీవీకే పార్టీకి ఎన్నికల సంఘం విజిల్ గుర్తును కేటాయిస్తే.. ఈయన హర్షం వ్యక్తం చేశారు. అధికార డీఎంకేతో కాంగ్రెస్ పొత్తులో ఉండగా... డీఎంకే వ్యతిరేకి అయిన విజయ్ కు ప్రవీణ్ చక్రవర్తి మద్దతు పలకడడం తమిళనాడు కాంగ్రెస్ నాయకత్వానికి మింగుడుపడడంలేదు. అధికార డీఎంకే కూటమితోనే కలిసి ప్రయాణించాలని కాంగ్రెస్ అధిష్ఠానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఆయన మాత్రం నటుడు విజయ్ స్థాపించిన కొత్త పార్టీకి అనుకూలంగా సంకేతాలు పంపుతూ కలకలం రేపుతున్నారు. నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీకి 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం 'విజిల్' గుర్తును కేటాయించింది. ఈ ప్రకటన వచ్చిన వెంటనే టీవీకే మద్దతుదారులతో కలిసి ప్రవీణ్ చక్రవర్తి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "2026 తమిళనాడు ఎన్నికలకు విజిల్ ఊదేశారు. అన్ని రాజకీయ పార్టీలు సిద్ధంగా ఉన్నాయి" అని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ వ్యాఖ్యలు డీఎంకే-కాంగ్రెస్ కూటమిలో చర్చనీయాంశంగా మారాయి. డీఎంకే ప్రభుత్వం, సీఎం స్టాలిన్‌పై విజయ్ విమర్శలు చేస్తున్నప్పటికీ, ప్రవీణ్ ఆయనకు మద్దతుగా నిలవడం ఇది తొలిసారి కాదు. ఇటీవల చెన్నైలోని టీవీకే కార్యాలయంలో విజయ్‌తో ప్రవీణ్ చక్రవర్తి ఏకాంతంగా సమావేశం కావడం రాజకీయంగా ఊహాగానాలకు తెరలేపింది. పొత్తుల విషయంలో గందరగోళం సృష్టించవద్దని రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ పెద్దలు స్పష్టంగా చెప్పినప్పటికీ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. ఈ వివాదంపై తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు కే. సెల్వపెరుంతగై స్పందిస్తూ, పార్టీ పూర్తిగా ఏఐసీసీ ఆదేశాలకు కట్టుబడి ఉందని, పొత్తుల విషయంలో అనవసర గందరగోళం సృష్టించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కాగా, ఈ విజిల్ గుర్తును గతంలో 2019లో కర్ణాటకలో ప్రకాశ్ రాజ్, 2021లో తమిళనాడులో నటుడు మయిల్ సామి స్వతంత్ర అభ్యర్థులుగా ఉపయోగించుకున్నారు.

# జులై నాటికి ఏపీలో శక్తిమంతమైన క్వాంటమ్ కంప్యూటర్..

- మొదటి పేజి తరువాయి

నాటికి దక్షిణాసియాలోనే అత్యంత శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఆవిష్కరించనున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో ఆయన పాల్గొన్నారు. "నైపుణ్యాలు, సహకారంతో క్వాంటమ్ ఆవిష్కరణలను వేగవంతం చేయడం" అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో లోకేశ్ ప్రసంగించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్వాంటమ్ కంప్యూటింగ్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగమని తెలిపారు. 2024లో 1.3 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ మార్కెట్, 2030 నాటికి 41.8 శాతం వార్షిక సగటు వృద్ధి రేటుతో 20 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అయితే, ఈ రంగానికి అవసరమైన నిపుణుల్లో ప్రపంచవ్యాప్తంగా మూడింట ఒకవంతు మాత్రమే అందుబాటులో ఉన్నారని, ఈ నైపుణ్యాల అంతరాన్ని పూడ్చడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని లోకేశ్ నొక్కిచెప్పారు.

**అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ**

ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యంతో 133-క్విట్ హెరాన్ ప్రాసెసర్‌తో కూడిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్ 2ను అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ఇది భారతదేశంలోనే తొలి డెడికేటెడ్ క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్‌కు కేంద్రంగా ఉంటుందని తెలిపారు. 50 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఈ ఇన్నోవేషన్ జిల్లాలో అంతర్జాతీయ స్థాయి పరిశోధన కేంద్రాలు, ప్రముఖ కంపెనీలతో కలిసి పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లు, 50 వేల మందికి పైగా శిక్షణ అందించే వ్యవస్థలను ఏర్పాటు చేస్తామన్నారు. 2026 జనవరి నాటికి 100 క్వాంటమ్ అల్గోరిథంలను, ఆగస్టు 15 నాటికి 100 క్వాంటమ్ వినియోగ కేసులను పరీక్షించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి నుంచి క్వాంటమ్ కంప్యూటర్లను తయారు చేసి, ప్రపంచానికి ఎగుమతి చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు.

**మూడంచెల నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక**

క్వాంటమ్ రంగంలో నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు ఏపీ ప్రభుత్వం మూడంచెల వ్యూహాన్ని అమలు చేయనుందని లోకేశ్ వివరించారు. తొలి దశలో 10 లక్షల మందికి క్వాంటమ్ అక్షరాస్యత కల్పించడం, రెండో దశలో పరిశ్రమలకు అవసరమైన నిపుణులను తయారు చేయడం, మూడో దశలో పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా లక్ష మంది డెవలపర్లను సిద్ధం చేస్తామని తెలిపారు. భారత ప్రభుత్వం కూడా 'నేషనల్ క్వాంటమ్ మిషన్' ద్వారా రూ.6,000 కోట్లతో ఈ రంగాన్ని ప్రోత్సహిస్తోందని గుర్తుచేశారు.

**ఏపీలో డబ్ల్యూఈఎఫ్ సెంటర్**

దావోస్ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్, వరల్డ్ ఎకనమిక్ ఫోరం గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మరూన్ ఖైరౌజ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఏడాదిలోగా ఏపీలో డబ్ల్యూఈఎఫ్-సీ4ఐఆర్ (సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్)ను కార్యాచరణలోకి తీసుకురావడంపై చర్చించారు. ఇంధన పరివర్తన, సైబర్ సెక్యూరిటీ, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలపై ఈ కేంద్రం దృష్టి సారిస్తుంది. గత ఏడాది నవంబర్‌లో ఏపీ ప్రభుత్వం, డబ్ల్యూఈఎఫ్ మధ్య కుదిరిన ఒప్పందం మేరకు సాధ్యమైనంత త్వరగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ఖైరౌజ్ హామీ ఇచ్చారు. ఈ ప్రయత్నాలన్నీ ఫలించి, చర్చలు వాస్తవ పెట్టుబడులుగా మారాలని ఆశిస్తున్నట్లు మంత్రి లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# బాల భవిత కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 22**

జిల్లా బాల భవిత కేంద్రం ద్వారా చిన్నారులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. గురువారం ఒంగోలు ప్రభుత్వ సర్వ జన ఆస్పత్రిలోని జిల్లా బాల భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు పాల్గొని ప్రత్యేక అవసరాలు కలిగిన 25 మంది చిన్నారులకు వీల్ ఛైర్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ, పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ముందుకు వచ్చి ఒక్కొక్క వీల్ చైర్ 12 వేల రూపాయలు విలువ చేసే 25 వీల్ చైర్స్ ను ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అందచేయడం సంతోషకరమన్నారు. చిన్నారులకు వీల్ ఛైర్స్ అందించిన పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి జోనాధన్ ను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జీజీహెచ్ లోని జిల్లా బాల భవిత కేంద్రం ద్వారా అంగవైకల్యం ఉన్న చిన్నారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్నారన్నారు. అంగవైకల్యం అనేది చాలా బాధాకరమని, అంగవైకల్యంతో పుట్టిన పిల్లల భవిష్యత్ ఏమిటి అనే విషయం పై తల్లిదండ్రులు బాధ పడుతుంటారని, అంగవైకల్యంతో పుట్టిన పిల్లలకు చిన్న వయస్సులోనే చికిత్స అందిస్తే మంచి ఫలితాలు ఉంటాయని ఆయన అన్నారు. చికిత్స తర్వాత ఎంతో మంది చిన్నారుల పరిస్థితిలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. చికిత్స తర్వాత అవసరమైన వారికి వీల్ ఛైర్స్, ఇతర ఉపకరణాలను జిల్లా బాల భవిత కేంద్రం ద్వారా అందిస్తుందన్నారు. నేడు కార్పోరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మంచి అనుభవజ్ఞులైన డాక్టర్లు వైద్య సేవలు అందించడం జరుగుచున్నదని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్ధిక భారం తగ్గించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, జిల్లా బాల భవిత కేంద్రం అధికారి డాక్టర్ భగీరధి దేవి, ఒంగోలు సర్వజన వైద్యశాల పీడియాట్రిక్ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ తిరుపతి రెడ్డి, బాల భవిత కేంద్రం ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సునీత, పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి జోనాధన్, రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ఆర?ంఓ డా. మాధవి లత, జిజీహెచ్ చెందినా వివిధ విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా కలెక్టరేట్ లో గణతంత్ర దినోత్సవ వేదిక ఏర్పాటు పనులను పరిశీలించిన డిఆర్

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 22**

ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జెండా వందనం చేసేందుకు నూతనంగా వేదికను ఏర్పాటు చేస్తున్నారు. వేదిక ఏర్పాట్లు పనులను గురువారం జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన్న ఓబులేసు ప్రత్యక్షంగా పరిశీలించారు. వేదికను త్వరగా, నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను కోరారు. కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, ప్రకాశం జిల్లా ఆవిర్భావ వేడుకలు జరుపుకునేందుకు సరైన వేదిక లేక జండా వందనం చేయించడానికి ఇబ్బందిగా ఉండేది. గతంలో కలెక్టర్ కార్యాలయం పైన ఈ జెండా వందనం చేసేవారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశాలతో కలెక్టరేట్ ప్రాం గణంలోనే నూతనంగా ఒక వేదికను ఏర్పాటు చేసి అక్కడ జెండా వందనం చేయవలసిందిగా ఆదేశించినందున ఆ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ పర్సనల్ కార్యక్రమంలో కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సందర్శించిన వైవీ సుబ్బారెడ్డి





**పామూరు, పెన్ పవర్, జనవరి 22**

కనిగిరి పట్టణంలో డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ నూతనంగా నిర్మించిన సాయికృష్ణ స్పెషాలిటీస్ ఆసుపత్రిని సందర్శించిన మాజీ టీటీడీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు, ప్రకాశం జిల్లా మాజీ ఎంపీ డాక్టర్ వై.వీ. సుబ్బారెడ్డి సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నరు. కరోనా సమయంలో డాక్టర్ పెరుగు మురళి కృష్ణ యాదవ్ కనిగిరి లో చేసిన సేవల గురించి వైవీ సుబ్బారెడ్డి కి పలువురు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొన్న వైవీ భద్రారెడ్డి, ఒంగోలు వైస్సార్సీపీ ఇంఛార్జి చుండూరి రవిబాబు,మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై.ఎం ప్రసాద్ రెడ్డి(బన్నీ), రాష్ట్ర కార్యదర్శిలు కెవి రమణారెడ్డి, వై.వెంకటేశ్వర రావు ,కెవి ప్రసాద్, మాజీ పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ వెంకయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ సరితా, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ లు పులిశాంతి , మాణిక్యరావు, జడ్పిటిసి కస్తూరి రెడ్డి, గాయం బలరాంమి రెడ్డి, వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, బొర్రా రెడ్డి, ఓకే రెడ్డి, పాక్ జయ రాములు రెడ్డి, నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ నగేష్ , న్యాయవాది శ్రీనివాసుల రెడ్డి, యాకంటి శ్రీనివాసరెడ్డి, దాసరి మురళి, రామనబోయిన శ్రీనివాసులు, దేవరాజు, శేఖర్, తమ్మినేని సుజాత, సత్యవతి, మహేశ్వరి, షకీలా, సంఘ సుబ్బారెడ్డి, సిద్ధారెడ్డి, మండాది కృష్ణారెడ్డి , సుధాకర్ రెడ్డి, నాగూర్ బి, భారతి, నాయబ్ రసూల్, గురు ప్రసాద్, మోహన్ రెడ్డి ,భవనం కృష్ణారెడ్డి, పులి శీను, గంజి రవీంద్ర రెడ్డి, మణికంఠ రెడ్డి,కళ్యాణ్, మహేంద్ర, వెంకటేశ్వర్లు ,రమేష్ రెడ్డి, బొట్టు శీను, నరాల కొండారెడ్డి, మోడీ నారాయణ, గిద్ద తిరుపతయ్య, మేడి బోయిన నారాయణ, కొండయ్య, వెంకట కాశయ్య తదితరులు ఉన్నారు.

# తెలుగు ప్రజల ఆశయాలే టిడిపి పునాది

## - టీడీపీ పార్టీ కాదు ప్రజా ఉద్యమం

## - తెదేపా భావజాల శిక్షణలో ఎమ్మెల్యే దామచర్ల



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 22**

పేదల సంక్షేమం, తెలుగు జాతి గౌరవం కోసం ఎన్టీఆర్ చూపిన బాటలోనే టిడిపి ముందుకు సాగుతోందని, ఆయన ఆశయాలే తెలుగుదేశం పార్టీకి మార్గదర్శకమని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పేర్కొన్నారు. గురువారం మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులకు నిర్వహించిన శిక్షణా శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే ఎన్టీఆర్ సిద్ధాంతం కూలీలు, రైతులు, మహిళలు, వెనుకబడిన వర్గాల ఆశయాలను కేంద్రంగా చేసుకున్న ప్రజా తాత్వికతగా నిలిచిందని ఎమ్మెల్యే దామచర్ల వివరించారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనకే పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. విలువలు, శ్రామికుల కృషి, సామాన్యుడి ఆకాంక్షలను ప్రతిబింబించే ప్రజా ఉద్యమమే టిడిపి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం, భావజాలం, చరిత్రపై విస్తృతంగా వివరించారు. పసుపు జెండా శుభం--సంపదలకు ప్రతీక అని, పార్టీ గుర్తులైన గుడిసె, నాగలి, చక్రం రైతు-శ్రామికుల కృషిని సూచిస్తాయని, సైకిల్ సామాన్యుడి పురోగతికి, ఆశయ సాధనకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని కేవలం రాజకీయ పార్టీగా కాకుండా తెలుగు ఆత్మగౌరవ ఉద్యమంగా ప్రారంభించారని గుర్తు చేశారు. రాజకీయాల్లో అట్టడుగు వర్గాలు, వృత్తి నిపుణులు, విద్యావేత్తలకు నాయకత్వ అవకాశాలు కల్పించింది టిడిపేనని గుర్తు చేశారు. 1982లో ఎన్టీఆర్ చేపట్టిన చైతన్య రథయాత్ర తెలుగు రాష్ట్ర రాజకీయ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందన్నారు. భవిష్యత్ తరాలకు దారి చూపే నాయకత్వాన్ని అందించడంలో టిడిపి ముందుందని, సమాజ సేవకు అంకితభావంతో పనిచేసే కేడర్ పార్టీకి ప్రధాన బలమని అన్నారు. ఈ శిక్షణా శిబిరంలో పార్టీ నేతలు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.




# విద్యార్థులు తరగతి గదిలకే పరిమితం కారాదు

### ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ ప్రొఫెసర్ జయంతి విజయ రత్న

### ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో పిల్ కార్యక్రమం

**గోకవరం, పెన్ పవర్ జనవరి 22:**

"విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా పరిశోధన, ఆవిష్కరణలు, ఆలోచనా విప్లవం దిశగా ముందుకు సాగాలి" అని ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ గౌరవ ప్రొఫెసర్ జయంతి విజయరత్న పిలుపునిచ్చారు.ఫార్మసీ విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు, పరిశోధన దృక్పథం, ఆవిష్కరణలపై ఆసక్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో గోకవరం మండలం కొత్తపల్లి లో గల ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫార్మసీ ఆవిష్కరణల అభ్యాస కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయంతి విజయరత్న ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయంతి విజయరత్న మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రాయోగిక నైపుణ్యాలు, సృజనాత్మక సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ లయన్ కనకరాజు, ప్రిన్సిపాల్ డా. ఎం. త్రినాధరావు, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్. సుజని, కార్యక్రమ సమన్వయకర్త పి. శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అకాడమియా- పరిశ్రమ మధ్య గ్యాప్ తగ్గించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఫార్మకాలజీ ల్యాబ్--×××ను ప్రముఖ ఫార్మసీ విద్యావేత్త ప్రొఫెసర్ కె. కె. ఆచార్జీ పేరుతో నామకరణం చేసి ప్రారంభించారు.ఫార్మ్.డి విద్యార్థులకు ప్రత్యేక కెరీర్ మార్గదర్శక సెషన్ నిర్వహించి, క్లినికల్ ఫార్మసీ రంగంలోని అవకాశాలు, వృత్తి బాధ్యతలు, భవిష్యత్ అవకాశాలపై అవగాహన కల్పించారు. మధ్యాహ్నం "విద్య నుంచి నాయకత్వం వరకు -- మహిళా ఫార్మసిస్టుల సాధికారత" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ జయంతి విజయ రత్న ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పైడి రాజు ,డాక్టర్ గణేష్ ,ప్రేమ్, పవన్, దీప్తి, సత్య కళ ,అలేఖ్య ,విజయ, శిరీష, స్వర్ణ ,దుర్గ భవాని ,క్రాంతి విద్యార్థులు, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.




## ఆర్డీ రామకృష్ణరావును పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 23**

హైదరాబాద్ నానక్ రాం గుడా స్టార్ హాస్పిటల్ నందు గిద్దలూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్డీ రామకృష్ణరావు ఇటివల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ స్టార్ హాస్పిటల్ లో చేరగా డాక్టర్ లు బైపాస్ సర్జరీ చేయగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, అన్నా రాంబాబు ఆర్డీ రామకృష్ణరావు ని స్టార్ హాస్పిటల్ నందు పరామర్శించి డాక్టర్లు సూచించిన సూచనలు,సలహాలు పాటించాలని కోరారు.

## తిరుమల వెంకటేశ్వరుని దర్శించుకున్న అనిల్ దంపతులు



**పొదిలి, పెన్ పవర్, జనవరి 22**

తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రాష్ట్ర టీఎనసఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, సురేఖ దంపతులు స్వామిని దర్శించుకున్నారు. గురువారం నాడు అనిల్, సురేఖ దంపతులు స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందన్నారు. అలాగే మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆయన కుటుంబీకులు అన్ని విధాల సుఖశాంతులతో ఉండాలని, ఎమ్మెల్యే నారాయణరెడ్డి రాజకీయ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ప్రకాశించాలని తాము వెంకటేశ్వరుని వేడుకున్నామని చెప్పారు. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ శివమణితో కలసి అనిల్ కుమార్, సురేఖ దంపతులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

## మద్యం సేవించి ట్రాక్టర్ నడిపిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమానా

*వారం రోజులపాటు జైలు శిక్ష,*

*15వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు*

*చెప్పిన గిద్దలూరు న్యాయమూర్తి భరత్ చంద్ర*




**కొమరోలు పెన్ పవర్ జనవరి 22**

మద్యం సేవించి ట్రాక్టర్ నడుపుతూ కొమరోలు పోలీసులకు కట్టుబడిన వ్యక్తికి గురువారం గిద్దలూరు న్యాయమూర్తి భరత్ చంద్ర వారం రోజుల పాటు జైలు శిక్ష 15 వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని కొమరోలు ఎస్సై జె నాగరాజు తెలిపారు. కొమరోలు మండలానికి చెందిన ఒక వ్యక్తి ఇటీవల మద్యం సేవించి ట్రాక్టర్ నడుపుతూ పోలీసులకు కట్టుబడ్డాడు. ఆ మేరకు కొమరోలు ఎస? నాగరాజు అతనిపై కేసు నమోదు చేశారు .కాగా ఆ వ్యక్తిని తాము గురువారం గిద్దలూరు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి భరత్ చంద్ర మద్యం సేవించి ట్రాక్టర్ నడిపిన వ్యక్తికి వారం రోజులపాటు జైలు శిక్షతోపాటు 15000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఎస్సై నాగరాజు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అలాగే హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని . ఆయన తెలిపారు. పోలీసుల నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచవలసి వస్తుందని ఎస? నాగరాజు హెచ్చరించారు.

# బైవోల్టీన్ పట్టుపురుగుల పెంపకంపై రైతులకు అవగాహన

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 23**

గిద్దలూరు లోని ప్రభుత్వ మోడల్ మల్బరీ ఫారం లో సెంట్రల్ సిల్క్ బోర్డు పట్టు పరిశ్రమ అనంతపురం ఆధ్వర్యంలో బైవోల్టీన్ పట్టు పురుగుల పెంపకం పై రైతుల కు అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సైంటిస్టు డా. రమ్య మాట్లాడుతూ మల్బరీ తోటలు నాటుకున్నా, కొత్తగా నాటుకోబోయే రైతులకు మల్బరీ తోటలో, పట్టుపురుగుల పెంపకంలో అనుసరించ వలసిన సాంకేతిక విజ్ఞానమును, మల్బరీ తోట, రెరింగ్ షీడ్ లో తీసుకోవాల్సిన యాజమాన్యం పద్ధతులు, తోటను ఆశించు చీడలు షెడ్ లో వచ్చే వ్యాధుల పై ఎలాంటి జాగ్రత్త లు తీయనుకోవాలి అనే అంశలపై రైతుల కు అవగాహనా కలిగించారు. పట్టు పరిశ్రమ జిల్లా అధికారి డా. సుజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం పట్టు సాగులో వస్తున్న ఆదాయము, మార్కెట్ లో ఉన్నా రేటు మల్బరీ పంటను వేసుకొనుటకు కొత్త రైతులకు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా పట్టు రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించు ప్రోత్సాహకాలు మొదలైన విషయాలు గురించి రైతుల కు




తెలియజేసారు. రైతులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇస్తూ కొత్త రైతులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమములో పట్టు పరిశ్రమ సహాయక అధికారులు ఐ. శ్రీధర్ , సుబ్బారాయుడు , టెక్నికల్ అధికారి సుబ్బారెడ్డి,



కొమరోలు గ్రామ రైతులు, అద్దంకి,వై పాలెం, పొదిలి, గిద్దలూరు, అర్ధవీడు, బి పేట, మార్కాపురం, మొదలైన మండలాల నుంచి రైతులు పాల్గొన్నారు , పట్టు పరిశ్రమ శాఖ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఉత్తమ యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం




**కందుకూరు పెన్ పవర్, జనవరి 22**

పొగాకు బోర్డు కందుకూరు రెండవ వేలం కేంద్రం పరిధిలోని విశ్వనాథపురం గ్రామంలో పొగాకు లో పాటించ వలసిన ఉత్తమ యాజమాన్య పద్ధతులు పై సమగ్ర సస్య రక్షణ, ఎరువులు యాజమాన్యం, ఆకు రెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్ పొగాకులో అన్య పదార్థాల నిర్మూలన వంటి అంశాలపై రైతులకు , సిబ్బంది కి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి చంద్ర శేఖర్ మాట్లాడుతూ అడుగు ఆకులు వొదిలేసి పక్వానికి వచ్చిన వాటిని మాత్రమే రెలచాలి అని అన్నారు. ఆకు అల్లిక సమయం లో టార్పాలిన్ పట్టాలు విడిగా వాడాలి అన్నారు. గ్రేడింగ్ సమయం లో బుట్టలను అందు బాటులో ఉంచుకొని అన్యపదర్థాలను అందులో వేయాలని చెప్పారు. బారన్ లో కురోమీటర్ వాడాలని దీనివలన అగ్ని ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు. ఇంకా బ్యారెన్ లో క్యురింగ్ సమయం లో తీసుకోవలసిన మెలుకువలు, జాగ్రత్తలు గురించి తెలియజేశారు. అనంతరం పొగాకు తోటలు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ రాజ గోపాల్ , ఐటీసీ మేనేజర్ విజయ్ కుమార్, జిపిఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాస్, పోలిశెట్టి కంపెనీ ప్రతినిధి రామాంజనేయులు, పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయిలోనే న్యాయ విజ్ఞానం అందించాలి

**– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్**





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 22**

న్యాయ విజ్ఞానం అనేది ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థిని విద్యార్థులకు అందించడం ద్వారా చాలా సమస్యలకు చట్టపరమైన పరిష్కారం దొరుకుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. గురువారం ఒంగోలు నగరంలోని ప్రభుత్వ ఎస్టీ బాలికల వసతి గృహంలో లీగల్ లిటరసీ క్లబ్ ప్రారంభోత్సవ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లోని కళాశాలలో వసతి గృహాల్లో ఈ క్లబ్బులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్లబ్బుల ద్వారా విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహన కలిగించి బాల్య వివాహాలకు, మత్తు పానీయాలకు వ్యతిరేకంగా బాల బాలికలపై జరిగే లైంగిక నేరాల వ్యతిరేక చట్టాల గురించి అవగాహన కలుగజేస్తున్నామని ఈ అవకాశాన్ని ఈ క్లబ్ లో చేరిన విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఇతరులకు కూడా అవగాహన కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ జి. రవిశంకర్ డిప్యూటీ కౌన్సిల్ పి.వీర రాఘవులు, జిల్లా సహాయ గిరిజన అధికారి కట్టా బ్రహ్మయ్య, వార్డెన్ సునీత పాల్గొన్నారు.

# నట సామ్రాట్‌కు ఘన నివాళులు

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 22**

నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకలను అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పరిషత్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినీ చరిత్రలో నవశకానికి నాంది పలికారని అన్నారు. సుమారు 255 సినిమాల్లో నటించి భారత ప్రభుత్వంచే పద్మ విభూషణ్, సినీ రంగంలో ప్రతిష్టాత్మకమైన దాదా ఫాల్కే అవార్డు అందుకున్నారని అన్నారు. తెలుగు సినీ పరిశ్రమలకు ఏఎన్నార్, ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కల్లగుంట కృష్ణయ్య మాట్లాడుతూ అక్కినేని మీద ఉన్న అభిమానంతో సంస్థను స్థాపించి కొత్త కూరగాయల మార్కెట్ రోడ్ లో విగ్రహాన్ని స్థాపించడం జరిగిందని అన్నారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 29వ తేదీ సివిఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో సినీ సంగీత విభావరి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్ కి అక్కినేని అవార్డు–2026 ప్రదానం చేస్తున్నామని అన్నారు. సంస్థ గౌరవాధ్యక్షులు సీహేచ్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సినీ రంగంలో ఆయన పోషించిన పాత్రలు అజరామరంగా నిలిచాయని కొనియాడారు. దేవదాసు,



ప్రేమనగర్ చిత్రాలలోని పాత్రలు ఆయన మాత్రమే చేయగలిగినవని అన్నారు. ఈకార్యక్రమంలో అక్కినేని నాగేశ్వరరావు అభిమానులు ఒరుగంటి ప్రసాద్, సింగరాజు శ్రీనివాసరావు, ఉలిచి వేద ప్రకాష్, మురళీకృష్ణ, తన్నీరు నాగరాజు, ఓగిరాల శంకర్, బ్రహ్మారెడ్డి, సత్యనారాయణ, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ ఆరోగ్యం - ప్రయాణికుల భద్రత




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 22**

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా గురువారం కనిగిరి ఆర్?టీసీ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరాన్ని డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత కనిగిరి డివిజన్ డిప్యూటీ డిఎంహెచ డా. సృజన ఉచిత ఆరోగ్య శిబిరంను ప్రారంభించారు. ఈశిబిరంలో రక్తపోటు, షుగర్ పరీక్షలు సహా సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. వెంకట ఫణి కుమార్, డా. ప్రియర్షా నందా ఆరోగ్య సూత్రాలు తగు జాగ్రత్తలు అందించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ రహదారి భద్రత అనేది వాహనాల నిర్వహణతో మాత్రమే కాకుండా డ్రైవర్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో ముడిపడి ఉందని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న డ్రైవర్ ద్వారానే సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందుకే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆర్ టి సి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, మార్కాపురం జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి సత్యనారాయణ సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ, పట్టణ ఆరోగ్య కేంద్రం ద్వారా ఈఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. శిబిరంలో పాల్గొన్న వైద్య నిపుణులు డా. సృజన మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానం, ఒత్తిడి నియంత్రణ, నియమిత వైద్య పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆర్?టీసీ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మెకానికల్ బిటి ప్రసాద్, టిఐ 3 బి వి రావు, ఆర్టీసీ భద్రత విభాగం ఏ.ఎస్.ఐ కమాల్ సాహెబ్, ఉద్యోగ సంఘాల నాయకులు, ఎఎన?ంలు, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయిలో రెయిన్బో విద్యార్థి ప్రతిభ



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 22**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యా శాఖ నియోజకవర్గం స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో రెయిన్బో హైస్కూల్ విద్యార్థి ఎన్, పవన్ ప్రతిభ కనపరిచాడు. రిపబ్లిక్ డే సందర్భంగా నియోజకవర్గస్థాయిలో ఓటరు అతని హక్కులు అనే అంశంపై మండల విద్యా శాఖ కార్యాలయంలో ఈ పోటీలను నిర్వహించారు. గత 21వ తేదీన నిర్వహించినమండల స్థాయి పోటీలలో ప్రథమ బహుమతి పొందాడు. వ్యాసరచన పోటీలో గెలుపొందిన ఎన్. పవన్ కు తహసీల్దార్ మంజునాదరెడ్డి, బహుమతి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలొ యం ఈఓలు పి, అంజనేయులు, మల్లు నాయక్, అభినందించారు. తమ హైస్కూల్ నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి చైర్మన్ దొంత కిరణ్ గౌడ్, కరస్పాండెంట్ దొంత కిషోర్ గౌడ్ అభినందనలు తెలిపారు.

## ప్రజల ప్రాణలు భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**– మోటార్ వాహన తనిఖి అధికారి కె రామచంద్ర రావు**



క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 22

ప్రజల ప్రాణల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కీలక చర్యలు చేపట్టినట్లు మోటార్ వాహన తనిఖి అధికారి కె రామచంద్ర రావు, సహాయ మోటార్ వాహన తనిఖి అధికారి కె. జయ ప్రకాష్ లు తెలియజేశారు. జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు 2026 లో భాగంగా గురువారం కాలేజి విద్యార్థులకు రహదారి భద్రతా నియమాల మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయటమైనది. ఈ కార్యక్రమములో దాదాపుగా 300 విద్యార్థులు పాల్గొనటం జరిగినది. కార్యక్రమములో మోటార్ వాహన తనిఖి అధికారి కె రామచంద్ర రావు, సహాయ మోటార్ వాహన తనిఖి అధికారి కె. జయ ప్రకాష్ పాల్గొని విద్యార్థులకు ముఖ్యంగా రహదారి నియమ నిబంధనల పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమములో కళాశాల యాజమాన్యం, బోధక సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ఇ-నారి వ్యవస్థ

## - ఎంపిడిఓ వెంకట్రామిరెడ్డి



గిద్దలూరు, పెన్ పవర్,జనవరి 22

స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు,లావాదేవీలన్నీ పక్కాగా ఉంచేందుకు రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఇ-నారి అనే నూతన విధానాన్ని తీసుకురావడం జరిగింది. ఈ నేపథ్యంలో రాచర్ల మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇ-నారి గా ఎంపికైనవారికి,సీఆర్పీలకు డిఆర్డీఏ-వెలుగు అధికారులు గురువారం శిక్షణ నిర్వహించారు. ఈ



శిక్షణలో పాల్గొన్న రాచర్ల మండల అభివృద్ధి అధికారి ఎస్. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిఆర్డీఏ-వెలుగు ద్వారా స్వయం సహాయక సంఘాలను మరింత పటిష్టంగా, బాధ్యతగా, ప్రయోజనకరంగా రూపొందించి మహిళల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా భావించి ఇ-నారి విధానం తీసుకొచ్చిందన్నారు. దీనిపై ఇ-నారిగా ఎంపికైన వారు, సీఆర్పీలు అవగాహ పెంచుకోవాలన్నారు. డి.ఆర్.డి.ఎ ఎ.పి.ఎం కె. నరేశ్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు,గ్రామ సంఘాల ఆర్థిక లావాదేవీలు,కార్యకలాపాలను ఇ-నారి వ్యవస్థద్వారా నమోదు చేస్తారని చెప్పారు. రాచర్ల మండలంలో 109 మంది ఇ-నారీలకు,సీఆర్పీలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. బ్యాంక్ లింకేజీ, జీవనోపాదులు యూనిట్స్ పెంపుదల, మన డబ్బులు -మన లెక్కలు, ఫామ్ మరియు నాన్ ఫామ్, జెండర్ సమానత్వం అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు, దండు విజయలక్ష్మి, ఈర్నపాటి నిర్మల, క్లస్టర్ సీసీ లు పి. వెంకటయ్య, ఎన్. కృష్ణయ్య, అకౌంటెంట్ రాజ కుమారి,విఓఏ లు హాజరు అయ్యారు.

# అక్కలరెడ్డి పల్లెలో పశు ఆరోగ్య శిబిరం



గిద్దలూరు పెన్ పవర్ జనవరి 23

గిద్దలూరు మండలం కృష్టం శెట్టిపల్లి పంచాయతీలో ని అక్కలరెడ్డి పల్లిలో పశు, ఆరోగ్య శిబిరాన్ని గురువారం నాడు నిర్వహించారు ఈకార్యక్రమంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు , పాడి రైతులకు పాడి పోషణపై అవగాహన నిర్వహించారు .ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిద్దలూరు సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్ బాలు నాయక్, డాక్టర్ కే శ్రావణ్ కుమార్ పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు దద్దవాడ గ్రామానికి మూడు రోజులపాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

### ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా నిలిపివేత

కొమరోలు పెన్ పవర్ జనవరి 22



కొమరోలు మండలం తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని దద్దవాడ గ్రామానికి ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.కొమరోలు మండలంలో అమలు జరుగుతున్న ఆర్డీఎస్ పథకం ద్వారా కొత్త లైన్లు ఏర్పాటులో భాగంగా ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు దద్దవాడ గ్రామం లో కొత్త లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఆ కారణంగా దద్దవాడ గ్రామానికి ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు మూడు రోజులపాటు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సచివాలయ ఉద్యోగుల సంఘం క్యాలెండరు డైరీ ఆవిష్కరించిన కమీషనర్ రమణ బాబు



గిద్దలూరు పెన్ పవర్ జనవరి 23

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం క్యాలెండరు , డైరీల ను ఆవిష్కరించిన గిద్దలూరు మున్సిపల్ కమీషనర్ రమణ బాబు .మండల అభివృద్ధి అధికారి సీతారామయ్య.లు ఆవిష్కరించారు

ఈ సందర్భంగా గ్రామవార్డు సచివాలయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ అజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులంతా కలిసికట్టుగా ఉండాలని, సమస్యలని అధికారుల వద్దకు గాని ప్రజాప్రతినిదుల వద్దకు కానీ తీసుకు వెళ్ళటానికి మీ కంటూ ఒక సంఘం ఉండాలని అది గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం ద్వారా మీ సమస్యల పరిష్కరించుకోవడం కోసం మీరు ముందుకు సాగాలని అందరూ కలిసికట్టుగా మన సమస్యలు పరిష్కరించుకోవడం కోసం మనకంటూ ఒక వేదిక ఉండాలని తద్వారా మన సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు అజయ్ అన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు పాలుగుల్ల. చిన్న శ్రీనివాస రెడ్డి ,11 వ వార్డు కౌన్సిలర్ లోక్కు. రమేష్ ,టిడిపి నాయకులు మడ్ల. శ్రీను ,గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు వై పి రంగయ్య , ఉపాధ్యక్షులు అరిగేల. వెంకటరమయ్య ,సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ. అజయ్ కుమార్ , సంఘ నాయకులు నవీన్ ,ఫిరోజ్, చందు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బాల్యం నుంచే సామాజిక స్పృహపట్ల అవగాహన కల్పించాలి

### తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించే విధంగా శిక్షణ ఇవ్వాలి

### భారతదేశపు ఔన్నత్యాన్ని, దేశ అమరవీరుల త్యాగాలను విద్యార్థులకు వివరించాలి.

### జాతీయ క్రీడల పట్ల అవగాహన కల్పించి, పోటీలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలి.

కొమరోలు పెన్ పవర్ జనవరి 22

విద్యార్థులకు విద్యతో పాటు బాల్యం నుంచే సామాజిక స్పృహ పట్ల అవగాహన కల్పించాలని కొమరోలు మండల విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలల తనిఖీలో భాగంగా గురువారం ఎంఈఓ వెంకటరత్నం కొమరోలు పట్టణంలోని మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఆ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి పలు ప్రశ్నలు సంధించి జవాబులు స్వీకరించారు. విద్యార్థులు తప్పులు లేకుండా చదివే విధంగా, చేతిరాత అందంగా ఉండే విధంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని కోరారు. విద్యార్థులు ప్రతిరోజు సక్రమంగా పాఠశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, గైర్హాజరవుతున్న విద్యార్థుల గురించి వారి తల్లిదండ్రులతో సంప్రదించి పాఠశాలలో హాజరు శాతం పెంచేందుకు అవసరమని చర్యలు తీసుకోవాలని ఆయన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలను, పాఠశాల పరిసర ప్రాంతాలు, మధ్యాహ్న భోజనం తయారు చేసే వంటగది, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నైతిక విలువలు, క్రమశిక్షణ తదితర అంశాలను బోధిస్తూ ఉండాలని, జాతీయ క్రీడల పట్ల అవగాహన పెంచుతూ విద్యార్థులు వారి వయసుకు తగిన ఆటలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని ఆయన కోరారు. భారతదేశ ఔన్నత్యం ,దేశభక్తి,అమరవీరుల త్యాగాలు తదితర విషయాలను విద్యార్థులకు బోధిస్తూ ఉండాలని కోరారు. పాఠశాలలో మొత్తం 27 మంది విద్యార్థులు



ఉండగా గురువారం 26 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్ ఎంఈఓ కు వివరించారు. అనంతరం ఎంఈఓ వెంకటరత్నం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి ,ఆహార పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు . పాఠశాల నిర్వహణ విద్యార్థుల హాజరు శాతం విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన మధ్యాహ్నం భోజనం పట్ల ఎంఈఓ సంతృప్తి వ్యక్తం చేసి ప్రధానోపాధ్యాయులు షరీఫ్ సహోపాధ్యాయిని తిరుమల బాయిని, కుకింగ్ ఏజెన్సీని అభినందించారు. ఆ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షరీఫ్, సహోపాధ్యాయిని ఎం తిరుమల భాయి, సీఆర్పీ కె పుల్లయ్య, ఐ ఈ ఆర్ టి లు శ్రీనివాసరెడ్డి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ సరస్వతీ శిశు మందిర్ అక్షరాభ్యాసం

### పాఠశాల హెడ్మాస్టర్ సౌజన్య

పామూరు, పెన్ పవర్, జనవరి 22



వసంత పంచమి సందర్భంగా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శు క్రవారం ఈ రోజున వసంత పంచమి అక్షరాభ్యాస కార్య క్రమం జరుగుతుంది. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించు కునేవాళ్ళు మీ పిల్లలను తీసుకొని ఆర్టీసీ బస్టాండ్ వద్దగల శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉదయం రావాలని పాఠశాల హెడ్మాస్టర్ సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలి..

### ఎంపీడీవో మరియదాస్

పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 22

పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో పెన్షన్ పంపిణీకి సంబంధించి లబ్ధిదారులకు వచ్చే ఐవిఆర్?ఎస్ కాల్స్?పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్షన్ పంపిణీ ప్రక్రియలో భాగస్వామ్యమైన అన్ని శాఖల ఉద్యోగులు ఐవిఆర్?ఎస్ కాల్స్ విధానాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవాలని సూచించారు.లబ్ధిదారుల నుంచి వచ్చే ప్రశ్నలకు స్పష్టమైన, సరైన సమాధానాలు ఇవ్వడం, కాల్స్ ద్వారా వ్యక్తమయ్యే సందేహాలను సానుకూలంగా పరిష్కరించడం, ఫిర్యాదులు నమోదైన వెంటనే వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు.పెన్షన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంచడంలో ఐవిఆర్?ఎస్ కాల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని అధికారులు వివరించారు.ఈ విధానం ద్వారా లబ్ధిదారుల అభిప్రాయాలు, సూచనలు, ఫిర్యాదులు నేరుగా ప్రభుత్వానికి చేరుతాయని అన్నారు.అందువల్ల ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా, నిబద్ధతతో స్పందించాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో సూచించారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరంగా సాగాలంటే ఉద్యోగుల సమన్వయం అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు. లబ్ధిదారుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి, ఈవాఆర్డి ఆత్మ నాయుడు,విఆరలు, సెక్రటరీలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలుగు భాషకు గిడుగు కృషి అజరామరం

### - గాదంశెట్టి దంపతులకు గిడుగు పురస్కారం ప్రదానం



కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 22

తెలుగు భాషా వికాసానికి, గ్రాంథిక భాషను వ్యవహారిక భాషలోకి తీసుకుని రావడానికి ముఖ్య కారకులు గిడుగు వెంకట రామమూర్తి అని , ఆయన వాడుక భాష కోసం చేసిన కృషి అమోఘం, అపూర్వం, అజరామరం అని ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా నాగభైరవ ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక ఒంగోలులోని హౌసింగ్ బోర్డు కాలనీలో నరసం కార్యాలయంలో కళామిత్రమండలి (తెలుగు లోగిలి), నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గిడుగు వెంకట రామమూర్తి 86 వ వర్ధంతి సభ జరిగింది. ఈసభకు నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ వ్యవహారిక భాషలో పాఠ్య పుస్తకాల ప్రచురణ జరగటం కారణంగా ప్రతి సామాన్యుడికి కూడా విద్య సులభతరమైనదని తెలియజేశారు. కళామిత్రమండలి జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడుతూ లిపిలేని సవర భాషకు కూడా రామమూర్తి లిపిని కనుగొన్నారన్నారు. సవర - తెలుగు భాష నిఘంటువును కూడా రామమూర్తి రచించారని పేర్కొన్నారు. నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి మాట్లాడుతూ ఎవరు ఎన్ని రకాలుగా విమర్శించినా లెక్క చేయక గిడుగు వారు వ్యవహారిక భాష ప్రచారానికి ఎనలేని కృషి చేశారన్నారు. శ్రీకృష్ణ దేవరాయ సాహిత్య సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు,యు.వి.రత్నం, యం.సూర్యకుమారి తదితరులు వక్తలుగా పాల్గొని గిడుగు వారు తెలుగు భాష కోసం చేసిన నిరూపమాన సేవలను కొనియాడుతూ వారి భాషోద్యమం కారణంగానే నేడు సామాన్యులలో కూడా విషయ పరిజ్ఞానం అభివృద్ధి చెందిందని గుర్తు చేసుకున్నారు. ఈ సభకు ముందు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి అందరూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు సాహిత్యానికి, విద్యార్థి లోకానికి అపురూపమైన సేవలు అందిస్తూ, సాహితీ సభలలో తమ గొంతుకను వినిపిస్తూ,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లోనూ, ప్రపంచ తెలుగు మహాసభల్లోనూ పాల్గొంటూ, ప్రకాశం జిల్లాలో ఏ సభలు జరిగినా తెలుగు కవులు, కవయిత్రుల చిత్రపటాల ప్రదర్శన ఏర్పాటు చేసి పలువురు ప్రముఖుల మన్ననలను పొంది, విద్యా శతకం "సంకల్పం నీదై " "వెలుగు రవ్వలు" ఇంకా కొన్ని నాటికలు, బుర్రకథలు రచించి ,తెలుగు భాష కోసం, తెలుగు భాషా వ్యాప్తి కోసం తమ వంతు సహకారాన్ని అందిస్తున్న తెలుగు పండితులు గాదంశెట్టి శ్రీనివాసులు, సావిత్రి దంపతులకు గిడుగు వెంకట రామమూర్తి పంతులు పేరిట తెలుగు భాషా ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చేసి వారిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.ఇంకా ఈకార్యక్రమంలో బీరం అరుణ, నాళం నరసమ్మ, మిడసల మల్లిఖార్జునరావు, ఓరుగంటి ప్రసాద్, గుంటూరు సత్యనారాయణ,జి.పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# మాంటిస్సోరి విద్యార్థులకు బంగారు పతకాలు

కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జనవరి 22

సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ (ఎస?ఎఫ్) వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ పరీక్షలో మాంటిస్సోరి పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు విశేష ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు.ఈ పరీక్షలో రెండవ తరగతి చదువుతున్న గంగ్రేటి సంధ్యారాణి, నాలుగవ తరగతి చదువుతున్న కంచు కుశాల్ రెడ్డి, ఉటికొండ పియూష, వాసా స్నేహ, ఐదవ తరగతి చదువుతున్న నాగినేని వెంకట గౌతమ్, జొన్నకుటి పర్ణిక రాజ్, ఆరవ తరగతి చదువుతున్న వి. కీర్తన, ఏడవ తరగతి చదువుతున్న వై. శ్రీ కల్పన, ఎనిమిదవ తరగతి చదువుతున్న కే. నిహారిక, టి. శ్రీరాం కౌశిక్, సాయి వెంకట హాసిని మరియు తొమ్మిదవ తరగతి చదువుతున్న పి. వినాయ్ కృష్ణ బంగారు పతకాలు సాధించారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ శబరీనాథ్ , ఇషా ప్రిన్సిపాల్ నూరుద్దీన్, అకాడమిక్ కోఆర్డినేటర్ సులోచన గ్లోరి అభినందించి, వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.



# రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలి

**ఈనెల 23వ తేదీన బల కొమరోలు లోని ముత్తుముల సంజీవరెడ్డి నివాసగా గృహ ప్రాంగణంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు పూర్తి.**

**మండలంలోని అన్ని గ్రామాల నుంచి కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి.**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 22.**

రాష్ట్ర యువ నాయకులు, ఐటీ ,విద్యాశాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కొమరోలు లోని ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహ ప్రాంగణంలో ఈనెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని కొమరోలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కొమరోలు సహకార సంఘం చైర్పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు.

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు. ఆ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి, నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు. కావున మండలంలోని అన్ని గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల నేతలు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై యువ నాయకులు , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించి, కార్యక్రమాలను విజయవంతం చేయాలని ముత్తుముల సంజీవరెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ మండలంలోని నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు విజ్ఞప్తి చేశారు.



## బాల్య వివాహాలు నేరం.. పిల్లల భవిష్యత్తును కాపాడుదాం



**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 22:**

బాలికలకు 18 ఏళ్లు, బాలురకు 21 ఏళ్లు నిండకుండా వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, దీనిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కొరిశపాడు ప్రాజెక్టు సిడిపిఓ ఎం.ఎలిజిబెత్ రాణి హెచ్చరించారు. గురువారం స్థానిక సిడిపిఓ కార్యాలయంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రూపొందించిన "బాల్య వివాహం చట్టరీత్యా నేరం" వాల్ పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలకు పాల్పడే తల్లిదండ్రులు, సంరక్షకులు, సహకరించిన వారికి రెండేళ్ల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా, కొన్ని సందర్భాల్లో రెండూ విధించే అవకాశం ఉందన్నారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల పిల్లల విద్య, ఆరోగ్యం, మానసిక వికాసం దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు. డిబిఆర్సి జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ లైన్ 1098 కి లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పిల్లల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కే.రమాదేవి, ఎన్.పద్మజ, ఇందిర, కార్యాలయ సిబ్బంది సునీత, లక్ష్మణ్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో కందుల పిచ్చిరెడ్డి మృతి



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 22**

మండలంలోని గురిజేపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. వివరాలమేరకు మిర్చి పొలంలో బోరు చెడిపోవడంతో బోరు పైపులు భూమిలో నుంచి పైకి లాగే క్రేన్ సహాయంతో పనిచేస్తున్న క్రమంలో,విద్యుత్ షాక్ కు గురై కందుల పిచ్చిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఎస్సై పి చౌడయ్య సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు




**పామూరు, పెన్ పవర్, జనవరి 22**

పామూరు పట్టణంలో 36 గ్రాముల గంజాయి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సిఐ మాకినేని శ్రీనివాసరావు తెలిపారు.

గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో లేఖల సమావేశం నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన ముజ్జే సాయి కేశవ అనే యువకుడు తరుచుగా హైదరాబాదు లో గంజాయి కొనుగోలు చేసి పామూరులో చిన్న చిన్న పొట్లాలుగా చేసుకొని విక్రయిస్తుంటాడని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అతనిపై నిఘా పెట్టిన పోలీసులు గురువారం మధ్యాహ్నం జాతీయ రహదారి కందుకూరు రోడ్డు జంక్షన్ వద్ద సాయి కేశవు ను అదుపులో తీసుకొని, అతని వద్ద 36 గ్రాముల గంజాయి ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ.యం. శ్రీనివాస్ రావు తెలిపారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కట్టా అనూక్ పోలీస్ సిబ్బందిని కనిగిరి డిఎస్పి పి సాయి యశ్వంత్ ఈశ్వర్ అభినందించారు.

# వెనుజులా అధ్యక్షుడు మధురో దంపతులను వెంటనే విడుదల చేయాలి


## ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్.





**పామూరు, పెన్ పవర్, జనవరి 22.**

వెనుజులా పరిణామాలు అమెరికా కుట్రలు అనే అంశంపై ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం స్థానిక పద్మావతి అతిథి గృహము నందు ఆవాస్ మండల కార్యదర్శి అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు హాజరైనారు. ఈ సందర్భంగా షేక్ మాబు మాట్లాడుతూ వెనిజులా దేశం మీద అమెరికా సైన్యం దౌర్జన్యంగా ఆ దేశ అధ్యక్షుడు మధురో దంపతులను అక్రమంగా బంధించి, కిడ్నాప్ చేసి అమెరికా కోర్టులో హాజరు పరిచిన ట్రంపు దుశ్చర్య కు పాలుపడడం ప్రపంచ దేశాలకు పెను ప్రమాదంగా అమెరికా అధ్యక్షుడు మారాడని ఆయన అన్నారు. ప్రపంచ దేశాలు, అంతర్జాతీయ కోర్టులు ఖండిస్తున్న అమెరికా అధ్యక్షుడు పట్టీ, పట్టానట్టుగా వ్యవహరిస్తున్నాడన్నరు. వెనుజులా ఆయిల్ సంపదను, ఖనిజ సంపదలను కొల్లగొట్టడానికి అమెరికా ఈ దుశ్చర్యకు పాల్పడిందని ఇంకా లాటిన్ దేశం పై ఇలాంటి దాడులు జరుగుతాయని అమెరికా అధ్యక్షుడు చెప్పడం ప్రజాస్వామ్యనికి ప్రమాదమని యావత్తు ప్రపంచ ప్రజలు ఖండించాలని ఆయన కోరారు. ఇంత జరుగుతున్నా భారత దేశ ప్రధాని మౌనంగా ఉండడం మన ప్రజాస్వామ్యానికి ప్రమాదం అని వామ పక్షాలు మాత్రమే ఈ దేశంలో ఖండిస్తున్నాయని ఇలాంటి చర్యలు మానుకోవాలని అభ్యుదయ వాదులు మేధావులు ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ టి చెన్నకృష్ణ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఆవాజ్ షేక్ ఇస్మాయిల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు కొమ్మలపాటి మాల్యాద్రి, వై.వి. నారాయణ, సిహెచ్ వెంకటేశ్వర్లు యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం. రామారావు, డి. ఉదయ్ కృష్ణమోహన్, లాజరు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమ్మి , చెవివి అధ్యక్ష కార్యదర్శులు కోటిరెడ్డి, కే.శంకర్, షేక్ రఫీ, అబ్దుల్, టాక్సీ డ్రైవర్స్ యూనియన్ జిలాని, బుజ్జి బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతగుంట్ల వారి వివాహ వేడుకలో పాల్గొన్న గంగసాని హుస్సేన్ రెడ్డి





**పామూరు, పెన్ పవర్, జనవరి 22**

కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు అన్న కుమారుడు చింతగుంట్ల కిషోర్ వెడ్స్ సలోమీ వివాహ వేడుక గురువారం అంగరంగ విభంగా జరిగింది. ఈ వివహ వేడుకకు పామూరు మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి,గంగసాని హుస్సేన్ రెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి, కటికల వెంకటరత్నం, పులి శాంతి, రాచపూడి మాణిక్యరావు,పులి శ్రీనివాసులు రెడ్డి, దాసరి మురళి, పలుకూరి భాస్కర్,షేక్ మీరావలి, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు, ఎలిక అచ్చయ్య, మితికాల బాలకృష్ణ, పోతల రమేష్, తాతపూడి రాము, వాకమల్ల కోటిరెడ్డి, పాతకొట్టు పిచ్చిరెడ్డి, మల్లెల వెలుగొండయ్య, సయ్యద్ నాయిబ్ పాల్గొన్నారు.

## నేడు రంగారాయుడు చెరువు పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**- విద్యుత్ శాఖ డి ఈఈ పాండు రంగారావు**

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 22**

గాంధీ పార్క్ పక్కన నూతనంగా విద్యుత్ టవర్ లైన్ నిర్మాణం జరుగుతున్న సందర్భంగా శుక్రవారం ఉదయం 09.00 గంటల నుండి 02.00 గంటల వరకు 11కెవి లాయర్ పేట ఫీడర్, 11 కెవి విఐపి ఫీడర్ మీరావలి బేకరీ, గాంధీ పార్క్ మెయిన్ గేట్ , మాంటిసోరి స్కూల్ , కొండయ్య బొంకు, సాయిబాబా టెంపుల్ , గాయత్రి మందిరం , బెథూన్ నర్సింగ్ హోమ్, విన్నకోట వారి వీధి, ఖద్దరు ఆఫీసు రోడ్, సిద్ధా రాఘవరావు బజార్, ఉమామహేశ్వర కాలేజ్ , ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఒంగోలు ఆపరేషన్ డి ఈ ఈ కెవి పాండురంగారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## సురక్షితమైన త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే నల్లారి




**పీలేరు, పెన్ పవర్, జనవరి 22**

వాల్మీకిపురంలో పలుచోట్ల పూర్తయిన సిసి రోడ్లు ను పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన త్రాగునీరు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అన్నారు. వాల్మీకిపురం నకు విచ్చేసిన ఆయనకు పట్టణంలోని కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అందరితో కలిసి పట్టణం, మరియు గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్ల సీసీ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తొలి విడతలో పీలేరు, మదనపల్లి నియోజకవర్గ ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని తను ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లడంతో ఇప్పటికే గుర్రంకొండ మండలం సంఘ సముద్రం గ్రామంలో రిజర్వాయర్ ద్వారా పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన జల్జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రజలకు త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు వివిధ జలవనురుల నుంచి నీటిని సరఫరా చేసేందుకు జల వనరుల శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు. తంబళ్లపల్లి,మదనపల్లి, పీలేరు నియోజకవర్గాలకు కడప జిల్లా గండికోట నుండి పైప్ లైన్ ద్వారా సురక్షిత మంచినీరు ఇంటింటికి త్రాగునీరు అందించడానికి ప్రభుత్వం వేగాన్ని పెంచి నూతన విధానంతో, నిరంతరం నీటి సరఫరాకు అంతరాయం లేకుండా ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు కూడా ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టుతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సంక్రమించే వ్యాధులు తగ్గుతాయని,జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని, ఈ పథకం పూర్తి అవుతే రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు కంభం నిరంజన్ రెడ్డి రాజేంద్ర చారి పివి నారాయణ ఎఎంసి చైర్మన్ చంద్రమౌళి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనవరి 28 నుండి ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు

**రామచంద్రాపురం, పెన్ పవర్, జనవరి 22**

పంచరామ క్షేత్రాలలో ఒకటిగా అష్టాదశ మహాశక్తి పీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న మహా మహిమాన్వితమైన శైవ క్షేత్రం అయినటువంటి ద్రాక్షారామ శ్రీ మాణిక్యంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవములు ఈనెల అ28- బుధవారం నుండి ఫిబ్రవరి 03-2026 మంగళవారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 28 న రాత్రి రోహిణి నక్షత్ర యుక్త సింహళగ్న మందు 10:17 నిమిషములకు సుముహూర్తమును పెద్దలు దైవజ్ఞులు నిర్ణయించారని,జనవరి 30 న సదస్యం ,31న రథోత్సవం, ఫిబ్రవరి 1 న త్రిశూల చక్ర స్నానములు 2 న తెప్పోత్సవం, 3న పుష్పోత్సవం కార్యక్రమములు నిర్వహించబడునని పత్రిక సమావేశం ద్వారా భక్త మహాశయులు అందరికి తెలియజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం సహాయ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి ఆలయ అర్చకులు జుత్తిక శ్రీకాంత్ శర్మ, జుత్తుకు చిన్నా, కల్లేపల్లి శ్రీనివాస్ శర్మ, మద్దిరాల రాజకుమార్ శర్మ, కల్లేపల్లి గణేష్ శర్మ, ఆలయ బ్రహ్మ, దేవులపల్లి ఫణి రామకృష్ణ,వేద పండితులు సామంచి రామ జోగి రాజేశ్వర శాస్త్రి,ఇంద్రకంటి రామా రావు శర్మవైదిక సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొనుట జరిగింది.



# అమరావతిలో తొలిసారి రిపబ్లిక్ డే వేడుకలు

**విజయవాడ, జనవరి 22, పెన్ పవర్:** ఏపీ రాజధాని గా అమరావతి ని ప్రకటించి పదేళ్లు దాటిపోయింది. ఇంతవరకూ ఇండిపెండెన్స్ డే గానీ రిపబ్లిక్ డే కానీ ఇక్కడ జరుపలేదు. రెండోసారి కూటమి అధికారం లోకి వచ్చాక అమరావతి లో ఆగస్టు 15, జనవరి 26 వంటి వేడుకలను జరుపాలని ట్రై చేసినా అక్కడ రోడ్లు, సరైన గ్రౌండ్ ఏర్పడక పోవడం తో సెక్యూరిటీ పాయింట్ ఆఫ్ యాంగిల్ లో కూడా ఆలోచించి ఇంతవరకూ అలాంటి నిర్ణయం తీసుకోలేదు ప్రభుత్వం. అయితే ఇప్పుడు ఆ సమస్య చాలా వరకూ తీరిపోవడం తో సీడ్ యాక్సిస్ రోడ్డు ను సమీపంలో రిపబ్లిక్ డే కోసం ఒక గ్రౌండ్ ని రెడీ చేశారు.అమరావతి లో క్రొత్తగా నిర్మించిన ×ూూ ల ఫ్లాట్స్,, మీూూ అపార్ట్మెంట్ ల మధ్యలో సీడ్ యాక్సిస్ రోడ్డు నుండి ఏపీ హై కోర్ట్ కు వెళ్లే రోడ్డు లో 22 ఎకరాల గ్రౌండ్ ని రిపబ్లిక్ డే పెరేడ్ కోసం ఎంపిక చేశారు. గత కొన్ని రోజులుగా అ గ్రౌండ్ ని చదును చేసి టెంట్స్ వేసి పెరేడ్ కి అనుకూలంగా బాట వేసారు. ఇప్పటికే ప్రతీ రోజూ ఉదయం, సాయంత్రం పోలీసులు, స్కౌట్స్, చీజజ కేడెట్స్ రిపబ్లిక్ డే డ్రిల్ రిహార్సల్ చేస్తున్నారు. జనవరి 26 వ తేదీన రాష్ట్రాన్ని ఉద్దేశించి ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించే వేదిక కూడా రెడీ అయిపోయింది.రిపబ్లిక్ డే అంటే గుర్తు వచ్చేది వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాలు. ఈసారి దాదాపు 30 శకటాలు ఏపీ రిపబ్లిక్ డే లో పాల్గొన బోతున్నాయి. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు " స్వర్ణ ఆంధ్ర మిషన్ 2047 " కోసం ప్రవేశ పెట్టిన 10 సూత్రాలను ప్రతిబింబించేలా ఈ శకటాల తయారీ ని పర్యవేక్షిస్తోంది ఏపీ సమాచార శాఖ. పేదరిక నిర్మూలన,ఉద్యోగ కల్పన& నైపుణ్య అభివృద్ధి, నీటి భద్రత, అగ్రికల్చర్ & అగ్రిటెక్ వంటి 10 అంశాలతో శకటాలు ఈ రిపబ్లిక్ డే కి స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. 26.01.26 తేదీ నుండి రిపబ్లిక్ డే, ఆగస్టు 15 వంటి కార్యక్రమాలు అన్నీ ఇకపై అమరావతి లోనే జరుగబోతున్నట్టు ప్రభుత్వం తెలిపింది. దీనితో ఇన్నాళ్ళు ఇలాంటి వేడుకలకు వేదిక అయిన విజయవాడ లోని ఇందిరాగాంధీ స్టేడియం ఇకపై ఆ రకం కళను కోల్పోనుందిఅయితే ఏపీ రాజధాని అమరావతి లోనే ఇకపై రిపబ్లిక్ డే, ఆగస్టు 15 వంటి వేడుకలు జరుగుతుండడం తమకు ఎంతో గర్వకారణం గా ఉందని అమరావతి రైతులు చెబుతున్నారు. ఈ రిపబ్లిక్ వేడుకల నేపథ్యంలో అమరావతి సీడ్ యాక్సిస్ రోడ్డు లో భద్రతను పెంచారు.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అమెరికా ఆహ్వానాన్ని అంగీకరించిన నెతన్యాహు

**హైదరాబాద్ పెన్ పవర్:** గాజా శాంతి మండలిలో చేరాల్సిందిగా ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పంపిన ఆహ్వానంపై భారత్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఈ మండలి గాజా పునర్నిర్మాణ పనులు, పాలనను పర్యవేక్షించడమే కాకుండా, అంతర్జాతీయ ఘర్షణలూ పరిష్కరిస్తుందని తెలుస్తోంది. విధివిధానాలు పూర్తిగా బయటకు రాలేదు. ఈ అంశంపై ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని భారత్ భావిస్తోంది. మండలిలో చేరాలంటూ భారత్ సహా పలు దేశాధినేతలకు ట్రంప్ ఆహ్వానాలు పంపిన సంగతి తెలిసిందే. ఇందులో కొన్ని దేశాలు ట్రంప్ విజ్ఞప్తిని అంగీకరిస్తే, మరికొన్ని తిరస్కరించాయి. ట్రంప్ ఆహ్వానాన్ని అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. పాకిస్థాన్, అర్జెంటీనా, ఆర్మేనియా, అజర్ బైజాన్, బహ్రెయిన్, బెలారస్, ఈజిప్టు, హంగరీ, కజకస్థాన్, మొరాకో, యూఏఈ, వియత్నాం కూడా మండలిలో చేరేందుకు సుముఖత వ్యక్తంచేశాయి. స్వీడన్, నార్వే తిరస్కరించాయి. రష్యా, చైనా, జర్మనీ, ఇటలీ తుర్కియే, స్లొవేనియా, ఉక్రెయిన్ తదితర దేశాలు ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

## మచెల్‌కు ఇందిరాగాంధీ శాంతి పురస్కారం

**హైదరాబాద్ పెన్ పవర్:** మొజాంబిక్ మానవ హక్కుల కార్యకర్త, దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా రెండో భార్య గ్రాసా మచెల్... ఇందిరాగాంధీ శాంతి పురస్కారానికి ఎంపికయ్యారు. 2025 ఏడాదికి గానూ శాంతి, నిరాయుధీకరణ, అభివృద్ధి విభాగంలో మచెల్‌కు బహుమతిని ప్రదానం చేస్తున్నట్లు ఇందిరాగాంధీ మెమోరియల్ ట్రస్టు బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. విద్యా, ఆరోగ్యం, పోషకాహారం, ఆర్థిక సాధికారత సహా పలు కీలక రంగాల్లో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని ఆమె చేసిన కృషికిగాను మచెల్‌కు ఈ పురస్కారాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది. జాతీయ భద్రతా మాజీ సలహాదారు శివశంకర్ మేనన్ నేతృత్వంలోని అంతర్జాతీయ జ్యూరీ ఆమెను ఎంపిక చేసినట్లు ప్రకటనలో తెలిపింది. శాంతి పురస్కారంతో పాటు రూ.కోటి నగదు బహుమతిని అందించనున్నారు.

## విశాఖ ఉత్సవ్ కు భారీ ఏర్పాట్లు

**విశాఖపట్టణం, జనవరి 22, పెన్ పవర్:** ఉత్తరాంధ్ర సాంస్కృతిక వైభవాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ ఏడాది విశాఖ ఉత్సవ్ ను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. సాగరం నుంచి శిఖరం వరకు అనే ప్రత్యేక థీమ్‌తో జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఈసారి ఉత్సవాలను కేవలం విశాఖ నగరానికే పరిమితం చేయకుండా, అనకాపల్లి , అల్లూరి సీతారామరాజు జిల్లాలకు కూడా విస్తరించడం విశేషం. మూడు జిల్లాల వ్యాప్తంగా మొత్తం 20 ప్రధాన వేదికలపై 500కు పైగా సాంస్కృతిక, పర్యాటక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. విశాఖపట్నంలో ప్రారంభ వేడుకలు ఘనంగా మొదలై, ఫిబ్రవరి 1న అనకాపల్లిలో ముగింపు వేడుకలతో ఈ సంబరాలు ముగుస్తాయి. తీరప్రాంత పర్యాటకం నుంచి మన్యం ప్రాంతపు గిరిజన సంస్కృతి వరకు ప్రతి అంశాన్ని ఈ వేదికలపై ప్రదర్శించనున్నారు. ఈ మెగా ఈవెంట్ ద్వారా సుమారు రూ. 500 కోట్ల మేర ఆర్థికాభివృద్ధి జరుగుతుందని, అలాగే సుమారు 3000 మంది స్థానిక కళాకారులు, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఆర్కే బీచ్‌తో పాటు రుషికొండ, సాగర్‌నగర్, భీమిలి బీచ్‌లలో డ్రోన్ షోలు, బీచ్ స్పోర్ట్స్, ఫ్లవర్ షో, మిస్ వైజాగ్ వంటి పోటీలు సందర్శకులను కనువిందు చేయనున్నాయి. అరకు, లంబసింగి వంటి ప్రాంతాలలో గిరిజన సంప్రదాయ నృత్యాలు, హస్తకళల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫ్లవర్ షో , మిస్ వైజాగ్, మిస్టర్ వైజాగ్,వైజాగ్ కల్చర్ టాలెంట్స్, రాష్ట్ర సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, ఫుడ్ కోర్టులు, షాపింగ్ స్టాళ్లు. డ్రోన్ షో, బీచ్ గేమ్స్, బీచ్ రెస్టారెంట్, అడ్వంచర్ స్పోర్ట్స్, బోటు రేసింగ్, స్పీడ్ బోటింగ్, కయాకింగ్, పారామోటరింగ్, కార్నివాల్ వాక్, టెంపుల్ రెప్లిక, వంటల పోటీలు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.అటవీ ప్రాంతంలో సైక్లింగ్ పోటీలు, ఫ్లోరీకల్చర్, అమ్యూజ్మెంట్ రైడ్స్, ఫుడ్ కోర్టులు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ స్టాల్స్, కాఫీ ఫెస్టివల్, టాలీవుడ్ నటుల ప్రదర్శనలు, అరకు వ్యాలీ రైడ్స్, కార్నివాల్ వాక్, ట్రైబల్ పెర్ఫామెన్స్, అనంతగిరి, గాలికొండ ప్రాంతాల్లో ట్రెక్కింగ్ పారాగ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్, పారా మోటరింగ్ వంటివి ఎర్పాటు చేస్తున్నారు.స్థానిక వంటకాలు , చేనేత వస్త్రాలు, ఎంఎస్ఎంఈ ఉత్పత్తుల ప్రదర్శనకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. పర్యాటకులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రులు పిలుపునిచ్చారు.

## సార్..ఈ సారైనా అవకాశం ఇవ్వండి అధినేతకు వేడ్కోలు

**కాకినాడ, జనవరి 22, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక అంతర్గత భేటీ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుఇటీవల ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయానికి వచ్చిన సమయంలో, పలువురు సీనియర్ నేతలు ఆయనను వ్యక్తిగతంగా కలిశారు. ఈ సమావేశాలు బయటకు సాధారణంగానే కనిపించినా, లోపల మాత్రం తీవ్రమైన ఆవేదన వ్యక్తమైందని సమాచారం."సర్ఉ ఉద్యోగం వదిలేసి పార్టీ కోసం వచ్చాను. 25 ఏళ్లుగా సేవ చేస్తున్నా. నన్ను ఒక్కసారి గమనించండి" అంటూ ఒక నేత భావోద్వేగానికి లోనయ్యారు. మరో నేత "గత ఎన్నికల్లో కూటమి పొత్తులో భాగంగా టికెట్ త్యాగం చేశాను. ఇప్పుడు కూడా పట్టించుకోకపోతే నియోజకవర్గంలో తలెత్తుకోలేను" అని విన్నవించారు. ఇలా ఒక్కొక్కరు తమ సమస్యలను, త్యాగాలను చంద్రబాబు ముందు ఉంచారు. బయటికి చెప్పకపోయినా, లోపల వారి ఆకాంక్ష ఒక్కటే అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఆ ఆకాంక్ష..త్వరలో ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లు. మొత్తం నాలుగు సీట్లు ఖాళీ అవుతున్న నేపథ్యంలో, అందులో కనీసం రెండు సీట్లు టీడీపీకి దక్కే అవకాశం ఉందని అంచనా. ఈ రెండు సీట్ల కోసం పార్టీలో పోటీ తీవ్రంగా ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన పలువురు కీలక నేతలు ఈ రేసులో ఉన్నారని ప్రచారం జరుగుతోంది.ఇదే సమయంలో ఒక ఎస్సీ నాయకుడు కూడా ఆశలు పెట్టుకున్నట్లు సమాచారం. గతంలో పోలీస్ ఉద్యోగాన్ని వదిలేసి టీడీపీలో చేరిన ఈ నేత, పార్టీ కోసం నిరంతరం పనిచేశారని ఆయన అనుచరులు చెబుతున్నారు. గత రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అనుభవం ఉన్నప్పటికీ, ఈసారి అయినా తనకు న్యాయం చేయాలనే ఆకాంక్షతో చంద్రబాబును కలిసినట్లు తెలుస్తోంది.మరోవైపు, ఒక మాజీ మంత్రి తన డిమాండ్‌ను బలంగా వినిపించినప్పటికీ, బహిరంగంగా మాత్రం ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారని పార్టీలో చర్చ నడుస్తోంది. ఎవరు నేరుగా "నాకు రాజ్యసభ సీటు కావాలి" అని చెప్పకపోయినా, తమ సేవలు, త్యాగాలు, సామాజిక సమీకరణలు అన్నీ చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని సమాచారం.ఈ భేటీలు జరిగిన రెండు రోజుల తర్వాతే ఈ వ్యవహారం బయటకు రావడం విశేషం. అప్పటివరకు ఎవరి భేటీ వారిదే అన్నట్టు నిశ్శబ్దంగా సాగింది. అయితే ఇప్పుడు ఈ రాజ్యసభ సీట్ల అంశం టీడీపీలో కొత్త చర్చకు తెరలేపింది. చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు, సామాజిక సమతుల్యతకు ఎంత ప్రాధాన్యం ఇస్తారు, పార్టీకి విధేయత చూపిన వారిని ఎలా ఆదరిస్తారు అన్నది ఆసక్తికరంగా మారింది. రానున్న రోజుల్లో ఈ అంశం పార్టీ అంతర్గత రాజకీయాలను మరింత వేడెక్కించే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# దూకుడు పెంచిన ఈడీ

**విజయవాడ, జనవరి 22, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఒక్కసారిగా దూకుడు పెంచడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. గత రెండు రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలు ఏదో జరగబోతోందన్న సంకేతాలు ఇస్తున్నాయి. మాజీ ఎంపీ విజయసాయిరెడ్, ప్రస్తుత ఎంపీ మిథున్ రెడ్డిలను ఈడీ వరుసగా విచారణకు పిలవడం ఈ కేసులో కీలక మలుపుగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో మిథున్ రెడ్డి జైలుకు వెళ్లి రాగా, విజయసాయిరెడ్డి మాత్రం తనను తాను విజిల్ బ్లోయర్ గా ప్రకటించుకుని అరెస్టు నుంచి తప్పించుకున్నారు. విజయసాయిరెడ్డి ఇటీవల పార్టీ అధినేత జగన్‌కు దూరం జరిగి.. రాజకీయాల నుంచి వైదొలిగారు. వైసీపీకి రాజీనామా చేశారు. సిట్ విచారణలో ఆయన కీలకంగా ఉన్నారని చాలా వివరాలు చెబుతున్నారన్న ప్రచారం ఉంది. నిందితుడిగా ఉన్నప్పటికీ ఆయనను సిట్ అరెస్టు చేయలేదు. తనను తాను విజిల్ బ్లోయర్ గా ప్రకటించుకున్నారు. అదే సమయంలో రాజకీయంగా సైలెంట్ గా లేరు. జగన్ చుట్టూ ఉన్న కోటరీపై బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. అంతర్గతంగా ఆయన సిట్ , ఈడీ అధికారులకు కీలక సమాచారం అందిస్తున్నట్లు వైసీపీ వర్గాలు అనుమానిస్తున్నాయి. తనపై ఉన్న కేసుల నుంచి బయటపడేందుకు విజయసాయిరెడ్డి అప్రూవర్ గా మారుతున్నారని.. భావిస్తున్నారు. ఆర్థిక వ్యవహారాలన్నీ చూసుకున్న వ్యక్తిగా విజయసాయిరెడ్డి ఇచ్చే స్టేట్‌మెంట్ ఈ కేసులో అత్యంత కీలకం కానుంది.ఇప్పటికే జైలు నుంచి బయటకు వచ్చిన మిథున్ రెడ్డిని ఈడీ మళ్ళీ విచారించడం




వెనుక బలమైన ఆర్థిక లావాదేవీల ఆధారాలు ఉన్నట్లు తెలుస్తోంది. మద్యం కంపెనీల నుంచి వచ్చిన ముడుపులు ఎక్కడికి వెళ్లాయి? ఎవరి ఖాతాల్లోకి చేరాయి? అన్న అంశాలపై ఈడీ ఆరా తీస్తోంది. విజయసాయిరెడ్డి సహకారం అందిస్తున్నందున ఆయన ఇచ్చిన సమాచారాన్ని మిథున్ రెడ్డి ముందు ఉంచి ఈడీ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంది. ఈ ఇద్దరు కీలక నేతల విచారణ పూర్తయిన తర్వాత, ఈ కేసు నేరుగా పార్టీ అత్యున్నత నాయకత్వం చుట్టూ ముసురుకునే అవకాశం ఉంది.ఒకవైపు విజయసాయిరెడ్డి తిరుగుబావుటా ఎగురవేయడం, మరోవైపు దర్యాప్తు సంస్థల వేగం పెరగడం జగన్ కోటరీని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. వీరిద్దరి విచారణ తర్వాత మరికొన్ని కీలక అరెస్టులు ఉండవచ్చని లేదా విదేశీ నిధులకు సంబంధించిన ఆధారాలు బయటపడవచ్చని అంచనా వేస్తున్నారు. మొత్తం మీద ఏపీ లిక్కర్ స్కామ్ ఇప్పుడు కేవలం అవినీతి కేసుగా కాకుండా, వైసీపీ, జగన్ రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేసే దిశగా సాగుతోందని ఆ పార్టీ వర్గాలు ఆందోళనతో ఉన్నాయి.

# బస్సు యాత్రపై జగన్ కొత్త రాజకీయ వ్యూహం..



**గుంటూరు, జనవరి 22, పెన్ పవర్:**
వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాజకీయ వ్యూహంలో కీలక మార్పులు చేయబోతున్నారనే చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది. 2029 ఎన్నికలే లక్ష్యంగా మళ్లీ ప్రజల్లోకి వెళ్తానని, మరోసారి పాదయాత్ర చేపడతానని గత ఏడాది జులైలో జగన్ స్వయంగా ప్రకటించారు. అయితే తాజాగా ఆ నిర్ణయాన్ని ఆయన పునరాలోచన చేసినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గతంలో 2019 ఎన్నికలకు ముందు నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర ద్వారా జగన్‌కు భారీ విజయమే దక్కింది. కానీ ఈసారి అదే ఫార్ములాను కొనసాగించాలా? లేదా కొత్త మార్గం ఎంచుకోవాలా? అన్న అంశంపై ఆయన ఆలోచిస్తున్నట్లు టాక్ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటంతో ఇప్పుడే పాదయాత్ర ప్రారంభించడం వ్యూహపరంగా సరైనదా? అన్న ప్రశ్న వైసీపీలో చర్చకు వచ్చింది. ఒకవైపు పాదయాత్ర చేస్తే ప్రజల్లో నిరంతరం ఉండొచ్చు. మరోవైపు అంత సుదీర్ఘ కాలం అదే విధానంలో కొనసాగడం కష్టమేనని నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో జగన్ తన ప్రణాళికను మార్చుకున్నారని సమాచారం. పాదయాత్రకు బదులుగా బస్సు యాత్ర చేపట్టి తక్కువ సమయంలోనే రాష్ట్రం అంతా పర్యటించాలని ఆయన భావిస్తున్నట్లు చెబుతున్నారు.వైసీపీ వర్గాల ప్రకారం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తమ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పూర్తిగా కొనసాగించడం లేదని ప్రజల్లో అసంతృప్తి ఉందని పార్టీ అంచనా వేస్తోంది. ఇలాంటి సమయంలో ప్రజల మధ్యకు వెళ్లడం వల్ల పార్టీకి మళ్లీ ఊపు వస్తుందని భావిస్తున్నారు. అయితే పాదయాత్ర లాంటి దీర్ఘకాలిక కార్యక్రమం కంటే, బస్సు యాత్ర ద్వారా ప్రతి జిల్లా, ప్రతి మారుమూల ప్రాంతాన్ని త్వరగా కవర్ చేయొచ్చన్నది జగన్ ఆలోచనగా చెబుతున్నారు.ఈ ఏడాది మొత్తాన్ని బస్సు యాత్రకే కేటాయించి, గ్రామ స్థాయి వరకు వెళ్లాలని జగన్ భావిస్తున్నారని సమాచారం. ఇందుకోసం రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని పార్టీ నేతలకు సూచనలు ఇచ్చినట్లు కథనాలు వస్తున్నాయి. నిజానికి ఈ ఏడాది ఆరంభంలోనే జిల్లాల పర్యటనలు ఉంటాయని వైసీపీ ప్రకటించింది. కానీ అధినేత పాదయాత్ర చేస్తానన్న ప్రకటనతో కార్యకర్తలు అదే ప్రధాన కార్యక్రమంగా భావించారు. ఇప్పుడు బస్సు యాత్ర ప్రతిపాదన తెరపైకి రావడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ పెద్దగా ప్రజల్లోకి రాలేదన్న విమర్శలు ఉన్నాయి. ఆయన బెంగళూరు లో ఎక్కువ సమయం గడపడం, తాడేపల్లిలో ఉన్నప్పుడు ఎక్కువగా పత్రికా సమావేశాలకే పరిమితమవడం వల్ల పార్టీకి ఆశించిన లాభం దక్కలేదన్న అభిప్రాయం కూడా కార్యకర్తల్లో వినిపిస్తోంది. అయితే ప్రభుత్వం ఏర్పడి కేవలం 19 నెలలే కావడంతో కొంత సమయం ఇవ్వాలన్న ఉద్దేశంతోనే జగన్ ఇప్పటివరకు వేచి చూశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వైఎస్ జగన్ రాజకీయ ప్రస్థానంలో పాదయాత్రకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. 2014 ఓటమి తర్వాత ఆయన చేపట్టిన 'ప్రజా సంకల్ప యాత్ర' 2019లో ఆయనను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టింది. దాదాపు 3,648 కిలోమీటర్ల మేర సాగిన ఆ యాత్ర అప్పట్లో జనంతో జగన్‌ను మమేకం చేసింది. 2024 ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత, పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి, ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందడానికి మళ్లీ అదే మార్గాన్ని ఎంచుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఎన్నికల ఫలితాల తర్వాత తాను నిత్యం ప్రజల్లోనే ఉంటానని, ప్రతి నెలా జిల్లాల్లో పర్యటిస్తానని జగన్ ప్రకటించినప్పటికీ, గత ఏడాది కాలంగా ఆయన ఎక్కువగా తాడేపల్లి నివాసానికే పరిమితమయ్యారు. వారం వారం బెంగళూరు వెళ్లి వస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమైన సందర్భాలు తక్కువ. దీంతో ప్రత్యర్థుల నుంచి విమర్శలు రావడమే కాకుండా, పార్టీ కార్యకర్తలు కూడా కొంత డీలా పడ్డారు. ఇప్పుడు జగన్ స్వయంగా పాదయాత్ర ప్రకటన చేయడంతో, గ్రామస్థాయి నేతల్లో మళ్లీ కదలిక వస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.వచ్చే ఏడాది పాదయాత్ర ప్రారంభించబోతున్న జగన్ ముందు కొన్ని కీలక సవాళ్లు ఉన్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి హామీల అమలులో వైఫల్యాలను ఎండగట్టాల్సి ఉంటుంది. ఓటమితో నిరుత్సాహపడి ఇతర పార్టీల వైపు చూస్తున్న నేతలను ఆపి, ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని బలోపేతం చేయాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుకుంటామనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించడం ముఖ్యం.మొత్తానికి, జగన్ నిర్ణయం వైసీపీలో ఒక కొత్త ఆశను చిగురింపజేసింది. రాజశేఖర్ రెడ్డి నుంచి జగన్ వరకు పాదయాత్ర వారి రాజకీయ విజయాలకు వెన్నెముకగా నిలిచింది. మరి 2027లో ప్రారంభం కాబోయే ఈ రెండో విడత మహా పాదయాత్ర జగన్‌కు పూర్వ వైభవాన్ని తెచ్చిపెడుతుందో లేదో వేచి చూడాలి.ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయని, స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇక ఆలస్యం చేయకుండా జిల్లాల పర్యటనకు సిద్ధం కావాలని జగన్ నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ బస్సు యాత్ర నిజమైతే, వైసీపీ రాజకీయాల్లో ఇది మరో కీలక మలుపుగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# టీ20 వరల్డ్ కప్ నుంచి బంగ్లాదేశ్ ఔట్.. భారత్‌లో ఆడేందుకు నిరాకరణ

- భారత్‌లో ఆడేది లేదంటూ టీ20 వరల్డ్ కప్ నుంచి వైదొలిగిన బంగ్లాదేశ్
- భద్రతా కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన బంగ్లా ప్రభుత్వం
- వేదిక మార్పు విజ్ఞప్తిని తిరస్కరించిన ఐసీసీ.. బంగ్లా స్థానంలో స్కాట్లాండ్
- ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉన్నామన్న బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ 2026లో ఆడకూడదని బంగ్లాదేశ్ సంచలన నిర్ణయం తీసుకుంది. భారత్‌లో జరిగే మ్యాచ్‌లు ఆడేందుకు తమ జట్టు నిరాకరిస్తున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ (దీజదీ) స్పష్టం చేసింది. భద్రతాపరమైన ఆందోళనలు, రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. దీంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను టోర్నీలోకి తీసుకుంటున్నట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రకటించింది.తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని బీసీబీ చేసిన విజ్ఞప్తిని ఐసీసీ తిరస్కరించింది. జనవరి 21న జరిగిన బోర్డు సమావేశంలో ఈ విషయంపై చర్చించిన ఐసీసీ, భారత్‌లో భద్రతా సమస్యలు లేవని, షెడ్యూల్‌ను మార్చడం సాధ్యం కాదని తేల్చిచెప్పింది. భారత్‌లో ఆడేందుకు బంగ్లాదేశ్‌కు ఒక రోజు గడువు ఇవ్వగా, బీసీబీ ఆ ప్రతిపాదనను కూడా తోసిపుచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఢాకాలో బీసీబీ అధ్యక్షుడు అమినుల్ ఇస్లాం, క్రీడా సలహాదారు అసిఫ్ నజ్రుల్, ఆటగాళ్లు లిట్టన్ దాస్, నజ్ముల్ హొస్సేన్ షాంటో తదితరులతో సమావేశమయ్యారు. ప్రపంచకప్ ఆడాలనే ఆసక్తి ఆటగాళ్లకు ఉన్నప్పటికీ, ప్రభుత్వ నిర్ణయానికే కట్టుబడి ఉండాలని నిర్ణయించారు. "మేం ఐసీసీతో చర్చలు కొనసాగిస్తాం, మా పోరాటం ఆపబోం" అని బీసీబీ అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలిపారు.గతంలో ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను ఐపీఎల్ నుంచి తప్పించినప్పటి నుంచి ఇరు దేశాల క్రికెట్ బోర్డుల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తాజా వివాదం దానికి కొనసాగింపుగా భావిస్తున్నారు. టోర్నీ నుంచి తప్పుకున్నా 2022 ఐసీసీ ఒప్పందం ప్రకారం ఆర్థికంగా ఎలాంటి నష్టం ఉండదని బీసీబీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు గ్రూప్-సిలో ఇంగ్లండ్, వెస్టిండీస్ వంటి జట్లతో బంగ్లాదేశ్ బదులు స్కాట్లాండ్ తలపడనుంది.

# రోహిత్ శర్మకు అరుదైన గౌరవం.. యూనివర్సిటీ నుంచి హిట్ మ్యాన్‌కు డాక్టరేట్





**హైదరాబాద్ పెన్ పవర్:** భారత జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన గౌరవం అందుకోనున్నాడు. అజింక్య డివై పాటిల్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ (డి.లిట్.) అందుకోనున్నారు. శనివారం (జనవరి 24) జరిగే 10వ స్నాతకోత్సవ కార్యక్రమంలో రోహిత్ శర్మకు ఈ సన్మానం జరగనుంది. రోహిత్ క్రీడల్లో చేసిన అసమానమైన కృషికి.. అదేవిధంగా చాలా మందికి స్ఫూర్తినిచ్చిన కారణంగా డాక్టరేట్ గౌరవంతో సత్కరించనున్నారు. అభిమానులు క్రికెట్‌లో 'హిట్‌మ్యాన్' గా పిలుచుకునే రోహిత్ కు ఇది అతని కెరీర్ లో ఒక గొప్ప గౌరవంగా నిలిచిపోనుంది.

**బోటు ప్రయాణ టిక్కెట్లు**

ఈ వేడుకకు విశ్వవిద్యాలయ అధ్యక్షుడు.. ఛాన్సలర్ డాక్టర్ అజింక్య డి.వై. పాటిల్ అధ్యక్షత వహిస్తారు. ఈ వేడుక స్టార్‌లతో నిండి ఉంటుందని.. రోహిత్ ప్రధాన ఆకర్షణగా ఉంటారని ప్రకటించింది. రోహిత్ శర్మ ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ లో ఒకటే ఫార్మాట్ లో ఆడుతున్నాడు. 2024 టీ20 వరల్డ్ కప్ గెలిచినా తర్వాత రోహిత్ టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2025లో ఇంగ్లాండ్ సిరీస్ కు ముందు టెస్ట్ సిరీస్ కు కూడా గుడ్ బై చెప్పాడు. వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడుతున్న హిట్ మ్యాన్ 2027 వన్డే వరల్డ్ కప్ తర్వాత క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తన కెరీర్‌లో 67 మ్యాచ్‌లు ఆడిన రోహిత్ 4,301 రన్స్ చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 18 ఫిఫ్టీలు ఉన్నాయి. 2013లో ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌పై టెస్టు అరంగేట్రం చేసిన అతను గతేడాది మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాపై చివరి మ్యాచ్ ఆడాడు. ఆస్ట్రేలియాతో గత వరల్డ్ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్లో ఇండియాను నడిపించిన రోహిత్ 24 టెస్టుల్లో కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇందులో ఇండియా 12 మ్యాచ్‌ల్లో నెగ్గి తొమ్మిదింట్లో ఓడింది. మూడు డ్రాగా ముగిశాయి. గతేదాది టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తర్వాత షార్ట్ ఫార్మాట్ నుంచి తప్పుకున్న రోహిత్.. ఇకపై కేవలం వన్డే ఫార్మాట్‌లోనే ఇండియాకు ఆడనున్నాడు. 159 టీ20 మ్యాచ్ ల్లో రోహిత్ 4231 పరుగులు చేశాడు. కెప్టెన్ గా ఇండియాకు 2024 టీ20 వరల్డ్ కప్ అందించాడు. వన్డే ఫార్మాట్ లో జరిగిన 2025 ఛాంపియన్స్ ట్రోఫీ అందించి ఏడాదిలోనే ఇండియాకు రెండు ఐసీసీ టైటిల్స్ అందించిన కెప్టెన్ గా నిలిచాడు. 2023 లో టీమిండియా వన్డే వరల్డ్ కప్ తో పాటు టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ కు చేరుకుంది. బ్యాటర్ గా 282 వన్డేలాడిన రోహిత్ 11577 పరుగులు చేశాడు.

# గిల్ టైమ్ బాగోలేదు.. రెండో బంతికే టీమిండియా కెప్టెన్ డకౌట్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్ కు ప్రస్తుతం బ్యాడ్ లక్ నడుస్తోంది. గత ఏడాది ఇండియా టెస్ట్, వన్డే కెప్టెన్సీ గిల్ కు అప్పగించడంతో పాటు టీ20ల్లో వైస్ కెప్టెన్ గా ప్రకటించారు. ఒక్కసారిగా గిల్ ఆల్ ఫార్మాట్ కెప్టెన్ గా కితాబులందుకున్నాడు. అయితే ఆసియా కప్ నుంచి గిల్ కు బ్యాడ్ టైమ్ స్టార్ట్ అయింది. ఆసియా కప్ లో పేలవ ప్రదర్శన చేసిన తర్వాత కెప్టెన్ గా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి సిరీస్ లో కెప్టెన్ గా, బ్యాటర్ గా ఫెయిలయ్యాడు. సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ తర్వాత ఇండియా టీ20 జట్టులో స్థానం కోల్పోయాడు. స్వదేశంలో జరగబోయే టీ20 వరల్డ్ కప్ కు ఫామ్ లేని కారణంగా గిల్ ఎంపిక కాలేదు. 2026 లోనూ గిల్ కు మంచి ఆరంభం రాలేదనే చెప్పాలి. గిల్ కెప్టెన్సీలో న్యూజిలాండ్ చేతిలో టీమిండియా సొంతగడ్డపై 1-2 తేడాతో వన్డే సిరీస్ కోల్పోయింది. వరల్డ్ కప్ లో చోటు కోల్పోయిన గిల్ రంజీ ట్రోఫీ ఆడాలని నిర్ణయించుకున్నాడు. గురువారం (జనవరి 22) సౌరాష్ట్రతో జరుగుతున్న మ్యాచ్ లో బరిలోకి దిగాడు. తొలి ఇన్నింగ్స్ లో గిల్ డకౌటయ్యాడు. నేహాల్ వధేరా ఔటైన తర్వాత క్రీజ్ లోకి వచ్చిన గిల్ ఎదుర్కొన్న రెండో బంతికే పెవిలియన్ బాట పట్టాడు. పార్ద్ బట్ బౌలింగ్ లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. ఫామ్ కోసం రంజీ బాట పట్టిన గిల్.. డొమెస్టిక్ క్రికెట్ లోనూ ఈ టీమిండియాకు నిరాశే ఎదురైంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన సౌరాష్ట్ర 172 పరుగులకు ఆలౌటైంది. గోహిల్ ఒక్కడే 82 పరుగులు చేసి సగానికి పైగా పరుగులు చేశాడు. ప్రేరక్ మన్ కండ్ 32 పరుగులు చేసి రాణించాడు. వీరిద్దరూ తప్పితే మిగిలిన వారు తక్కువ స్కోర్ కే ఔటయ్యారు. పంజాబ్ బౌలర్లలో హర్‌ప్రీత్ బ్రార్ ఏకంగా 6 వికెట్లు తీసుకొని అదరగొట్టాడు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పంజాబ్ కూడా బ్యాటింగ్ లో ఘోరంగా విఫలమైంది. ప్రస్తుతం 8 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసింది. సౌరాష్ట్ర బౌలర్లలో పార్ద్ బట్ నాలుగు వికెట్లు తీసుకొని రాణించాడు.

# మహేష్ బిజినెస్ స్కెచ్ అదుర్స్!



మల్టీప్లెక్స్ చైన్‌ని విస్తరిస్తున్న సూపర్‌స్టార్ మహేష్ బిజినెస్ స్కెచ్ అదుర్స్ అంటున్నారు ఫ్యాన్స్. ఓ పక్క సినిమాలు చేస్తూనే మరో పక్క మల్టీప్లెక్స్ బిజినెస్‌ని మహేష్ పరుగులు పెట్టిస్తున్నారు. ఏషియన్ ఫిలింస్ అధినేత సునీల్ నారంగ్‌తో కలిసి ఏఎంబీ బ్రాండ్‌ని క్రియేట్ చేసిన ఆయన దీనిని దేశ వ్యాప్తంగా విస్తరించే ప్లాన్‌ని అమలు చేసే పనిలో ఉన్నాడు. స్టార్ హీరోలు అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, రవితేజ ఒక్కో మల్టీప్లెక్స్ థియేటర్లతో సరిపెట్టుకుంటే మహేస్ మాత్రం భారీ చైన్ సిస్టమ్‌ని క్రియేట్ చేయబోతున్నాడు. తొలి ప్రయత్నంగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏరియాలో ఏఎంబీ సినిమాలు పేరుతో తొలి మల్టీప్లెక్స్‌ని ప్రారంభించారు. ప్రస్తుతం అది ఐటీ కారిడార్‌కు అత్యంత సమీపంలో ఉండటం, లగ్జరీ జనావాసాల మధ్య ఉండటంతో దీనికి ప్రేక్షకుల తాకిడి విపరీతంగా ఉంటోంది. ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఇక్కడ పలు బ్రాండ్‌లకు సంబంధించిన రెస్టారెంట్స్, క్లాతింగ్ షోరూమ్స్ వంటి వివిధ మినీ షోరూమ్స్ ఉండటంతో వీకెండ్స్‌లో ప్రేక్షకులు అధిక సంఖ్యలో ఇక్కడికి విచ్చేస్తున్నారు. దీంతో సిటీలో మరిన్ని మల్టీప్లెక్స్‌లకు శ్రీకారం చుట్టాలని ప్లాన్ చేసిన మహేష్ ఇప్పటికే హకీంపేట్, ,ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లలో రెండు థియేటర్లని మొదలు పెట్టాడు. ప్రస్తుతం కన్‌స్ట్రక్షన్ దశలో ఉన్న ఈ మల్టీప్లెక్స్ థీయేటర్స్ త్వరలోనే ప్రారంభం కానున్నాయి. సిటీలో మరిన్ని మల్టీప్లెక్స్‌లని సునీల్ నారంగ్‌తో కలిసి ప్లాన్ చేస్తున్న మహేష్ బెంగళూరులోనూ కపాలి థియేటర్ ప్రాంగణంలో ఏఎంబీ సినిమాస్ కపాలి థియేటర్ ని జనవరి 16న లాంఛనంగా ప్రారంభించిన విషం తెలిసిందే. ఇదే తరమాలో చెన్నైలోనూ భారీ స్థాయిలో మల్టీప్లెక్స్‌లకు శ్రీకారం చుట్టబోతున్నారట. దానితో పాటు గోవాకు కూడా తన మల్టీప్లెక్స్ థియేటర్ల చైన్‌ని విస్తరించే పనిలో ఉన్నట్టుగా టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. 3డీ స్క్రిన్స్, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌తో పాటు ఐమ్యాక్స్ టెక్నాలజీ థియేటర్లని కూడా అందుబాటులోకి తీసుకురానున్నారట. ఇదిలా ఉంటే మహేష్ ప్రస్తుతం జక్కన్న అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ -వారణాసి-లో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. మరో ఏడు నెలలు పూర్తయితే షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. మిగిలిందిక వీఎఫ్ ఎక్స్ వర్క్.. దానికి ఎక్కువ టైమ్ పడుతుంది కాబట్టి ఈ భారీ పాన్ వరల్డ్ మూవీని 2027లో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టుగా టీమ్ ప్రకటించింది. అయితే సినిమా రిలీజ్ వాయిదా పడే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో టీమ్ క్లారిటీ ఇచ్చింది. 2027లో పక్కాగా వస్తామని ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది. అయితే మార్చిలో వచ్చే అవకాశాలు ఉన్నాయని కొంత మంది అంటుంటే ఏప్రిల్ ఫస్ట్ వీక్‌లో వచ్చే అవకాశాలు ఉన్నాయని మరికొంత మంది అంటున్నారు.



ఫాతిమా సనా షేక్ ఉల్లాసభరితమైన ఫోటోను పంచుకున్నారు



కావ్య థాపర్ టాలీవుడ్ & కోలీవుడ్ గ్లామర్ క్వీన్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com